1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 19 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు


VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 19 january 2025 PAGES : 8 PRICE : 5/-




## పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించింది

- ఉగ్రవాదాన్ని పెంచి పోషించడం పాకిస్థాన్ పాలిట శాపమైంది
- ఉగ్రవాదం క్రమంగా పాక్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తోందన్న జైశంకర్
- సీమాంతర ఉగ్రవాదాన్ని అణిచి వేయాలని భారత్ సహా పలు దేశాలు కోరుతున్నాయని వెల్లడి
- ప్రపంచవేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామి అన్న జైశంకర్

# పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం ఎన్టీఆర్




- ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తాం
- తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్
- ప్రభుత్వం అంటే పాలకులు కాదు.. సేవకులని చెప్పిన ఏకైక నాయకుడు. పేదవాళ్లకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్

మైదుకూరు/హైదరాబాద్ /అమరావతి

నటుడిగా, ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి.రామరావు 29వ వర్ధంతి కార్యక్రమాలను ఇటు ఏపీ అటు తెలంగాణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, అభిమానులు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ జిల్లా మైదుకూరులో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్. అనుక్షణం తెలుగువారి - మిగతా3లో



## టార్గెట్ పవనేనా..

- జనసేన కార్యాలయంపై డ్రోన్ హల్‌చల్..
- మంగళగిరిలో పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయంపై డ్రోన్ కలకలం
- ఈ మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత ఎగిరిన డ్రోన్
- వెంటనే అప్రమత్తమైన పవన్ క్యాంపు కార్యాలయ వర్గాలు
- డీజీపీ, జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సమాచారం అందించిన వైనం

అమరావతి

గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయంపై గుర్తుతెలియని డ్రోన్ ఎగరడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇవాళ (శనివారం) మధ్యాహ్నం 1:30 నుంచి 1:50 గంటల వరకూ దాదాపు 20 నిమిషాలపాటు డ్రోన్ ఎగిరినట్లు జనసేన నేతలు గుర్తించారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బందికి పార్టీ నేతలు తెలియజేశారు. దీంతో భద్రతాపరమైన కారణాల దృష్ట్యా డీజీపీ కార్యాలయానికి డిప్యూటీ సీఎం కార్యాలయ సిబ్బంది - మిగతా3లో


## పవన్ కల్యాణ్‌కు కాంపిటీషన్ ఇచ్చేందుకేనా?

- నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని డిమాండ్..
- సీఎం చంద్రబాబు నాయుడు తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నంబర్ టూ పొజిషన్‌లో ఉన్నారు
- అధికారికంగా ఎక్కడికి వెళ్లినా పవన్ కల్యాణ్‌కే ప్రాధాన్యత దక్కుతున్నది.
- అది కాకుండా తన తర్వాత తన కొడుకునే నంబర్ టూ పొజిషన్‌లో చూడాలని చంద్రబాబు కూడా అనుకుంటున్నట్లు సమాచారం



గుంటూరు జిల్లా

ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు ఓ కొత్త డిమాండ్ హాట్ టాపిక్‌గా మారింది. ఏపీ సీఎం చంద్రబాబు తనయుడు, మంత్రి నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని తెలుగు తమ్ముళ్ల నుంచి కొద్దిరోజులుగా పెద్ద ఎత్తున డిమాండ్ వినిపిస్తుంది. - మిగతా3లో




### వినీలాకాశంలో ఆవిష్కృతమవనున్న

## అద్భుత దృశ్యం!

- ఈ నెల 22 నుంచి ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు!
- గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి
- ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు
- వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి

# పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలి



- 'స్వచ్ఛత దివస్' కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం
- పరిశ్రుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన
- చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకూడదు
- చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని
- స్వచ్ఛ దివస్‌లో పవన్ కల్యాణ్ కీలక నిర్ణయాలు

గుంటూరు జిల్లా

'స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు. నంబూరులో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పారిశుద్ధ్య వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కంపోస్ట్ యంత్రాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... పరిశ్రుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకూడదని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు అని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ - మిగతా3లో



## కేజ్రీవాల్‌పై దాడి భగ్గుమన్న ఆప్

- బీజేపీ-ఆమ్ ఆద్మీ పార్టీల మాటల యుద్ధం
- ఎన్నికల ప్రచారం సమయంలో రాళ్ల దాడి
- ఓటమి భయంతో బీజేపీ తమ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందన్న ఆమ్ ఆద్మీ
- కేజ్రీవాల్ కాన్వాయ్ ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టిందన్న బీజేపీ

## ఉల్లి ధరలకు రెక్కలు

- కోయకుండానే కన్నీళ్లు వస్తున్నాయి..
- నిన్న, మొన్నటి దాకా రూ.70 ఉన్న కేజీ ధర కిలో రూ.100



# పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం ఎన్టీఆర్

-మొదటిపేజీ తరువాయి

ఆత్మగౌరవం కోసం తపించిన నాయకుడు.

"సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని.. తొలిసారి రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది ఎన్టీఆర్. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన.. మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాలవారికి రాజ్యాధికారంలో.. భాగస్వామ్యం కల్పించిన సమతావాది. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తాం. తెలుగు జాతిని నెంబర్ వన్‌గా మారుస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన నాయకుడు.

ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం...

"ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం. ఎన్టీఆర్ అంటే పేదవాడి గుండెల్లో తీపిజ్ఞాపకం. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకు.. తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్. తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్. పాలకులు కూడా సేవకులను చెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. రాజకీయం అంటే పేదల జీవితాలు మార్చేదని చేసి చూపించారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్. ఎన్టీఆర్ ఒక స్ఫూర్తి.. ఒక ఆదర్శం.. ఆయన జీవితం ఒక సందేశం. పేదరికం పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల. పేదరికం లేని సమాజం టీడీపీతోనే సాధ్యం.. చేసి చూపిస్తాం. ఆడబిడ్డలకు చట్టసభల్లో రిజర్వేషన్లు వచ్చాయంటే కారణం ఎన్టీఆరే" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు.. తెలుగువారి ఆత్మగౌరవం. పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం. ప్రభుత్వం



అంటే పాలకులు కాదు.. సేవకులని చెప్పిన ఏకైక నాయకుడు. పేదవాళ్లకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్. ఈ నెలాఖరులో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొస్తాం. ఏ పని కావాలన్నా ఒక మెసేజ్ పెడితే చాలు. మీ సమస్యల పరిష్కారానికి ఆఫీసులకు వెళ్లే పని లేదు. మీ ముందుకే వచ్చి సమస్యలు పరిష్కరించే ఏర్పాట్లు చేస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నటుడు ఎన్టీఆర్ అన్నారు. రాజకీయ రంగంలో ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. ఎన్టీఆర్ ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. ఆయన సేవలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్టీఆర్ ట్రస్టును ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. దీని ద్వారా పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ సిద్ధాంతాలను ట్రస్టు పాటిస్తోంది. ఆయన వర్ధంతికి ఏటా లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తున్నాం. మీరు ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు.. మరొకరి జీవితంలో సంతోషాన్ని ఇస్తుంది. నాటి నుంచి నేటి వరకు ట్రస్టుకు 8.70 లక్షల మంది రక్తదానం చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద తన తల్లి భువనేశ్వరితో కలిసి ఏపీ మంత్రి నారా లోకేష్ ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఆశిస్తున్నాం. సీఎంగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. నాడు ఎన్టీఆర్ ప్రభంజనం సష్టించి తెదేపాను అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. అనేక సంస్కరణలు తెచ్చారని చెప్పారు. తెదేపాలో కోటి మంది సభ్యత్వాలు తీసుకోవడం గర్వకారణమన్నారు. తెలుగు జాతి ఎక్కడ ఉన్నా అగ్రస్థానంలోకి ఎదగాలని లోకేశ్ ఆకాంక్షించారు. తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై చర్చిస్తున్నాం. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. తెలంగాణలో 1.60 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. తెదేపాపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉంది" అని నారా లోకేశ్ తెలిపారు. ఎన్టీఆర్‌ది మరణం లేని వ్యక్తి ఎన్టీఆర్‌ది అని ఆయన కుమార్తె, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు.

# పవన్ కల్యాణ్‌కు కాంపిటీషన్ ఇచ్చేందుకేనా?

-మొదటిపేజీ తరువాయి

ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరుకు చెందిన టీడీపీ కార్యకర్తలు కొంతకాలంగా ఈ డిమాండ్ వినిపిస్తుండగా.. తాజాగా వైఎస్ఆర్ జిల్లా మైదుకూరులో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి ఏకంగా తన కోరికను చంద్రబాబు ముందు ఉంచారు. నారా లోకేశ్‌ను ఉప ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఈ విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

నిజానికి ఏపీ కేబినెట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నంబర్ టూ పొజిషన్‌లో ఉన్నారు. అధికారికంగా ఎక్కడికి వెళ్లినా పవన్ కల్యాణ్‌కే ప్రాధాన్యత దక్కుతున్నది. దీంతో పవన్ కల్యాణ్ కంటే ఒక మెట్టుపైనే ఉండాలని లోకేశ్ ఆరాటపడుతున్నట్లు తెలుస్తోంది. అది కాకుండా తన తర్వాత తన కొడుకునే నంబర్ టూ పొజిషన్‌లో చూడాలని చంద్రబాబు కూడా అనుకుంటున్నట్లు సమాచారం. కానీ పవన్ కల్యాణ్ మాత్రం కూటమి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. పేరుకు కూటమిలో ఉన్నప్పటికీ ఇండిపెండెంట్‌గా వ్యవహరిస్తున్నారు. తప్పు చేసింది కూటమి నేతలైనా సరే నిలదీస్తున్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయని.. రాష్ట్రంలో శాంతి భద్రతలు సరిగ్గా లేవని.. దీన్ని చక్కబెట్టేందుకు అవసరమైతే హోం శాఖను తానే తీసుకుంటానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఇటీవల వైకుంఠ ద్వార దర్శనం టికెట్లకు సంబంధించిన క్యూలైన్లలో తొక్కిసలాట జరిగిన ఘటనలోనూ పవన్ కల్యాణ్ దూకుడుగా స్పందించారు. టీటీడీ ఈవో, చైర్మన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలా పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్న తీరు చంద్రబాబు, లోకేశ్ సహా తెలుగు తమ్ముళ్లకు మింగుపడటం లేదు. కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ఇప్పటికే కీలకంగా మారిపోయారు. ఇప్పుడు చంద్రబాబు తర్వాత నంబర్ టూ ఎవరంటే పవన్ కల్యాణ్ పేరే వినిపిస్తుంది. పైగా క్షేత్రస్థాయిలో కూటమి నాయకులు లోకేశ్ కంటే కూడా ఎక్కువగా పవన్ కల్యాణ్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే పవన్ కల్యాణ్ జనసేన పార్టీ కేడర్ ఓ రేంజ్‌లో



బలపడిపోతుంది. ఇది లోకేశ్ రాజకీయ ఎదుగుదలతో పాటు టీడీపీపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని చంద్రబాబుతో సహా తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అలా అని పవన్ కల్యాణ్‌ను హోదాను తగ్గించే పరిస్థితి లేదు. పవన్ కల్యాణ్‌పై ఎంత కోపం వచ్చినప్పటికీ పొత్తు కారణంగా వాళ్లు ఏమీ అనలేకపోతున్నారు. పైగా బీజేపీ , ప్రధాని మోదీతో చంద్రబాబు కంటే పవన్ కల్యాణ్‌కే ఎక్కువ సాన్నిహిత్యం ఉంది. దీంతో పవన్ కల్యాణ్‌ను డైరెక్ట్‌గా టచ్ చేసే పరిస్థితి లేదు. కాబట్టి పవన్ కల్యాణ్‌కు ధీటుగా లోకేశ్‌కు సమాన హోదా ఇస్తే బాగుంటుందని తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారు. నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వడం వల్ల పవన్ కల్యాణ్ క్రేజ్‌కు క్షేత్రస్థాయిలో కొంచెంలో కొంచెమైనా చెక్ పెట్టవచ్చని టీడీపీ నాయకులు భావిస్తున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. వాస్తవానికి డిప్యూటీ సీఎం పదవి అనేది చట్టబద్ధం కాదు. ఒకరిద్దరికే పదవి ఇవ్వాలని కూడా లేదు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ కేబినెట్‌లో ఐదుగురు మంత్రులకు డిప్యూటీ సీఎం హోదా ఇచ్చారు. అంతకుముందు చంద్రబాబు హయాంలో కూడా ఒకరికంటే ఎక్కువ మందికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారు. కానీ ఇప్పుడు మాత్రం పవన్ కల్యాణ్ ఒక్కడే డిప్యూటీ సీఎం పదవిలో ఉన్నారు. కాబట్టి నారా లోకేశ్‌కు కూడా డిప్యూటీ సీఎం ఇస్తే వచ్చే నష్టమేమీ లేదు. అందుకే తెలుగు తమ్ముళ్ల నుంచి ఈ వాదనను బలంగా తీసుకొస్తున్నారు. ఇప్పటికే ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు నుంచి టీడీపీ నాయకుల నుంచి ఈ వాదన వినిపించగా.. తాజాగా వైఎస్ఆర్ జిల్లాలో కూడా టీడీపీ నేతల నుంచి ఈ వాదనను తీసుకొచ్చారని అనుకుంటున్నాయి. మరి నిజంగా పవన్ కల్యాణ్‌కు కాంపిటీషన్‌గా లోకేశ్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తారో లేదో చూడాలి.

# కృష్ణా ముంపునకు శాశ్వత పరిష్కారం

**గుంటూరు :** గుంటూరు జిల్లా తాడేపల్లి ప్రాంతానికి కృష్ణా వరదల నుంచి శాశ్వత విముక్తి లభించనుంది. ఇప్పటికే విజయవాడ వైపు కృష్ణా నది పరవళ్లు పేదల ఇళ్లను ముంపు గురికాకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణం జరగ్గా ఇప్పుడు నదికి కుడి గట్టున గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం తాడేపల్లి గ్రామ పరిధిలో కూడా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నారు.ప్రకాశం బ్యారేజీ నిర్మాణం పూర్తైన తర్వాత కృష్ణా నదికి వచ్చే వరదలు జనావాసాలను ముంచెత్తకుండా నాలుగైదు దశాబ్దాల క్రితమే బ్యారేజీ ఎగువన, దిగువన కరకట్టల్ని నిర్మించారు. కాలక్రమంలో ఇరిగేషన్ శాఖ నిర్వహణ లోపంతో కట్టలకు దిగువున వ్యవసాయానికి పరిమితం కావాల్సిన భూభాగాల్లో నివాసాలు వెలిశాయి.ప్రభుత్వాలు కూడా నదీ పరివాహక ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తూ వచ్చాయి. గత యాభై ఏళ్లుగా కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఇలా వేల సంఖ్యలో నదీ తీర భూముల్లో ఇళ్ల నిర్మాణం జరిగింది. లక్షల్లో జనావాసాలు వెలిశాయి. వాటిని తొలగించడం సాధ్యం కాని స్థితికి పరిస్థితి చేయి దాటిపోయింది. దీంతో రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగరం వైపు మొదట రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టారు. 2014లో టీడీపీ ప్రభుత్వ హయంలో యనమలకుదురు ప్రాంతంలో మొదట రిటైనింగ్ వాల్ నిర్మాణం మొదలైంది. 2019-24 మధ్య కృష్ణలంక నుంచి యనమల కుదురు వరకు శాశ్వతంగా గోడ నిర్మాణం చేపట్టారు. విజయవాడ వైపు కృష్ణా వరదల నుంచి కొంత మేరకు విముక్తి లభించింది.విజయవాడ వద్ద కృష్ణా నది ఎడమవైపు మార్జిన్ లో వరద రక్షణ గోడను నిర్మించడం వల్ల గత ఏడాది సెప్టెంబరులో కృష్ణా నది వరద సమయంలో



11.43 లక్షల క్యూసిక్కుల వరద ప్రవాహం వచ్చినప్పటికీ కృష్ణ లంక, రాణీగారి తోట తదితర పల్లపు ప్రాంతాలు ముంపుకు గురికాలేదు. ఇప్పుడు తాడేపల్లి వైపు కూడా రిటైనింగ్ నిర్మాణానికి ఏపీ క్యాబినెట్ అమోద ముద్ర వేసింది. కృష్ణా కుడిగట్టు భాగం మంగళగిరి నియోజక వర్గంలోకి వస్తుంది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో మంగళగిరిలో వైసీపీ ప్రాతినిధ్యం వహించేది. విజయవాడలో గోడ నిర్మాణం జరుగుతున్న సమయంలోనే స్థానికులు తాడేపల్లి వైపు కూడా గోడ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం స్పందించలేదు. దీంతో 2020-24 మధ్య కాలంలో కృష్ణా నదికి వరదలు వచ్చిన సమయంలో తాడేపల్లిలోని సుందరయ్య నగర్, సీతానగరం ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. గత ఏడాది కృష్ణా నదికి వరదలు ముంచెత్తిన సమయంలో ఈ ప్రాంతాలు రోజుల తరబడి ముంపులో ఉండాల్సి వచ్చింది. దీంతో స్థానికులు మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేయడంతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి.ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నదికి కుడి మార్జిన్ లో 0.9 ఐఓ నుండి 2.61 ఐఓ వరకు వరద రక్షణ గోడ నిర్మాణ పనులకు రూ.294.20 కోట్లతో పరిపాలన అనుమతి మంజూరీ కోసం చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కృష్ణా నది కుడివైపు మార్జిన్ లో ప్రకాశం బ్యారేజ్ దిగువన కూడా శాశ్వత ప్రాతిపదికన వరద రక్షణ గోడను నిర్మిస్తారు. తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహానాడు కాలనీ తదితర పల్లపు ప్రాంతాల ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు ఈ వరద రక్షణ గోడ నిర్మాణానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

## పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలి

-మొదటిపేజీ తరువాయి

తెలిసి వచ్చిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారని అన్నారు. వెంటనే అద్భుతాలు ఆశించలేమని.. కానీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు. వెంటనే అద్భుతాలు ఆశించలేం కానీ.. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అని పవన్ అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరివల్లో అయ్యేది కాదు.. అందరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటి కార్మికులను సన్మానించారు.

## టార్గెట్ పవనేనా..



-మొదటిపేజీ తరువాయి

సమాచారం అందించారు. అలాగే గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సైతం విషయాన్ని తెలియజేశారు.

ఈ అనుమానిత డ్రోన్ దాదాపు 20 నిమిషాల పాటు ఎగిరినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని పవన్ క్యాంపు కార్యాలయ వర్గాలు తీవ్రంగా పరిగణించాయి. పవన్ భద్రత పట్ల ఆందోళన వ్యక్తం చేశాయి. డ్రోన్ ఎగరడంపై పవన్ క్యాంపు కార్యాలయ సిబ్బంది డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ కు, ఎస్పీకి కూడా సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన పోలీసులు... పవన్ క్యాంపు కార్యాలయం సమీపంలోని సీసీటీవీ ఫుటేజిలను పరిశీలిస్తున్నారు.

కాగా, నిర్మాణంలో ఉన్న పార్టీ కార్యాలయం భవనంపై డ్రోన్ ఎగరడం పలు అనుమానాలను తావిస్తోంది. ఇటీవల అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా పర్యటనకు పవన్ కల్యాణ్ వెళ్లగా అక్కడ నకిలీ ఐపీఎస్ హడావుడి చేశారు. అనంతరం అతన్ని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడలో ఇటీవల ప్రారంభమైన బుక్ ఫెస్టివల్‌లో స్టాల్స్‌ను పవన్ పరిశీలిస్తుండగా విద్యుత్ అంతరాయం ఏర్పడింది. తాజాగా జనసేన కార్యాలయంపై గుర్తుతెలియని డ్రోన్ ఎగిరింది. ఇలాంటి వరస ఘటనలతో జనసేన శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన నేతపై ఎవరైనా కుట్రలు పన్నుతున్నారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## రెచ్చిపోయిన గంజాయి బ్యాచ్..
## చిన్నపిల్లలే లక్ష్యం.. సినిమా లెవల్ స్టోరీ..



**పల్నాడు:** నరసరావుపేటలో చిన్నారులతో దొంగతనాలు చేయిస్తూ ఓ ముఠా రెచ్చిపోతోంది. అమాయక పిల్లలను డ్రగ్స్‌కు బానిసలుగా చేస్తున్న ముఠా సభ్యులు వారితో చోరీలు చేయిస్తున్నారు. మాట వినని వారిని చంపేస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. కలం పట్టాల్సిన చేతితో కత్తులు పట్టేలా చేస్తున్నారు. జేబులు కత్తిరించాలని, డబ్బులు, ఫోన్లు ఏవి కనిపిస్తే అవి ఎత్తుకు రావాలని హుకుం జారీ చేస్తున్నారు. తాము చెప్పిన పని చేయకపోతే ప్రాణాలతో ఉండరని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. దీంతో చిన్నారులు బిక్కుబిక్కుమంటూ వారు చెప్పిందల్లా చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. నరసరావుపేట వరవకట్టకు చెందిన షేక్ ఫారూక్, షారూ ఇద్దరు అన్నదమ్ములు. వీరిద్దరూ గత కొన్నేళ్లుగా దొంగతనాల్లో కొత్త పంథా ఎంచుకున్నారు. వీరు నేరుగా ఫీల్డ్‌లోకి దిగకుండా అమాయక పిల్లలను రంగంలోకి దింపుతున్నారు. ముందు చిన్నారులకు మాయమాటలు చెప్పి వారికి డ్రగ్స్, గంజాయి అలవాటు చేస్తున్నారు. మత్తుకు బానిసలుగా మార్చి వారితో చేయరాని పనులు చేయిస్తున్నారు. చిన్నారులు గంజాయికి బానిసలుగా మారిన తర్వాత వారిచేత సెల్ ఫోన్ దొంగతనాలు, గంజాయి రవాణా వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయిస్తున్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ఇళ్లు, మార్కెట్, రద్దీగా ఉండే ప్రాంతాలకు మైనర్లను పంపించి చేతివాటం ప్రదర్శించేలా చేస్తున్నారు. ఈ విధంగా చిన్నారులతో ఇప్పటివరకూ 150 దొంగతనాలు చేయించినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా, రెండు నెలల క్రితం దొంగతనం చేస్తూ నరసరావుపేట పోలీసులకు ఓ బాలుడు చిక్కాడు. దీంతో అతడిని జువైనల్ హోమ్‌కు తరలించారు. ప్రస్తుతం అతను జువైనల్ హోమ్ నుంచి బయటకు వచ్చాడు. ఇంటికి వచ్చిన ఆ చిన్నారి ఇకపై దొంగతనాలు మానేయాలని నిర్ణయించుకున్నారు. అయితే బాలుడి ఇంటికి వచ్చిన షారూక్ సోదరులు.. మళ్లీ చోరీలు చేయాలంటూ వేధించడం మ్మొదలుపెట్టారు. తాను అలాంటి పనులు చేయనని ఎన్నిసార్లు చెప్పినా.. చేయాల్సిందే అంటూ బెదిరింపులకు దిగారు. వారి వేధింపులు తాళలేక ఆ బాలుడు పోలీసులను ఆశ్రయించాడు. మత్తుపదార్థాలు అలవాటు చేసి వారిద్దరూ దొంగతనాలు చేయిస్తున్నారని అసలు విషయాన్ని పోలీసులకు తెలిపాడు. మత్తుమందు తీసుకున్నప్పుడు ఏం చేస్తున్నామో కూడా తెలియడం లేదని వాపోయాడు. దొంగతనాలు, గంజాయి రవాణా సహా అనేక అంసాఘిక కార్యక్రమాలు చేయిస్తున్నారని, చేయకపోతే చంపేస్తామని బెదిరిస్తున్నారని వివరించాడు. వారి నుంచి రక్షించాలంటూ వేడుకున్నాడు. ఈ ఘటనపై పోలీసులు సీరియస్ అయ్యారు.

## ఆ విషయంలో కేంద్రానిది చారిత్రాత్మకమైన నిర్ణయం

**అమరావతి:** కూటమి ప్రభుత్వంతోనే ఏపీ అభివృద్ధి చెందుతుందని తాము మొదటి నుంచీ చెబుతూనే ఉన్నామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం స్టీల్ ఫ్యాక్టరీకి రూ.11, 440కోట్లు కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నిర్మలా సీతారామన్, కుమారస్వామిలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వం సాధించిన ఘనత అని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని చెప్పారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రైతులకు నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్

వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఉండవ్
ఉచిత విద్యుత్ పై ఓ దినపత్రిక అసత్య ప్రచారం
కూటమి పథకాలకు... కార్యకర్తలే ప్రచారకులు
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)
తెలుగువారి ఆత్మగౌరవానికి, ప్రపంచంలోనే తెలుగు ఉనికికి గౌరవమైన ప్రతిష్ట చేకూర్చిన మహనీయులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో టీడీపీ కార్యాలయం నందు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆధ్వర్యంలో అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "రక్తదాన శిబిరం"ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 108 మంది వరకు రక్తదానం చేశారు. అనంతరం ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది, 12వేల మందికి పైగా అన్నదానం కార్యక్రమం ఏర్పాడు చేయడం జరిగినది.తదుపరి పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో పాల్గొని జనార్దన్ మాట్లాడుతూ తెలుగుజాతికి కీర్తిని (తరువాయి 4లో...)

# షణ్ముఖ వెలుగు కథనానికి స్పందన

స్వయంగా తనిఖీ
అవాక్కయిన జిల్లాఉన్నతాధికారి
భాధ్యత లేకుండా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవు
గృహనిర్మాణ సంస్థ పిడి ప్రసాద్ హెచ్చరిక

షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జనవరి 18)
ప్రభుత్వ ఉద్యోగులు జవాబుదారీగా ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని విధినిర్వ హణలో ఎక్కడయినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని గృహ నిర్మాణ శాఖ పి.డి ప్రసాదు హెచ్చరించారు. శనివారం షణ్ముఖ వెలుగు దినపత్రికలో "ఎన్డీఏ పాలన తీరా మజాకా" అనే కథనం ప్రచురించిన వార్త పై గృహనిర్మాణ శాఖ పి.డి స్పందించి జరుగుమల్లి గృహనిర్మాణ శాఖ అధికారి కార్యాలయాన్ని ఉదయం తనిఖీ చేశారు. (తరువాయి 4లో...)





# రెచ్చిపోతున్న భూకబ్జాదారులు

## పర్యవేక్షణ చేయని రెవెన్యూ అధికారులు

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జనవరి 18)
రెవెన్యూ అధికారుల అండదండలతో భూకబ్జాదారులు రోజు రోజుకీ రెచ్చిపోతున్నారు. ల్యాండ్ సీలింగ్‌లో ప్రభుత్వపరమైన భూమిని వైసీపీ జిల్లా మహిళా నేత వశ పరుసుకోవటం మండల పరిధిలో హాట్ టాపిక్ అయింది. 1982లో సీసీ నెం.2713/కెడికె/75 ఉత్తర్వుల ద్వారా అప్పటి కందుకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి జరుగుమల్లి మండల పరిధిలోని చింతలపాలెం గ్రామపంచాయతీ 307 సర్వే నంబర్‌లోని 11 ఎకరాల 84 సెంట్లు భూమిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ మాజీ మంత్రి నలమోతు చెంచురామ నాయుడు కుటుంబానికి చెందిన భూమిని సీలింగ్‌లో తీసుకున్నారు. అప్పటి నుండి భూ యజమానులు కోర్టుకి వెళ్లడం తో ప్రభుత్వ పరిధిలోనే భూమి ఉంది. ఆ భూమి పై వైకాపా జిల్లా మహిళా నేత కన్నుపడటంతో గత ప్రభుత్వ పోకడలకు గుర్తింపు గా కబ్జా ప్రయత్నాలు ఈ ప్రభుత్వంలో కూడా మొదలు పెట్టింది. గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన సదరు వైసీపీ జిల్లా మహిళా నేత భారీ స్కెచ్ వేసి భుదోపిడికి తెర లేపారు. ఒక్కో ఎకరా భూమి 30 నుంచి 40 లక్షలు ఉండటంతో మొత్తం భూమి విలువ 5 కోట్ల పైనే ఉండటంతో గత ప్రభుత్వ అండతో రికార్డులు తారుమారు చేసివుండొచ్చని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల స్థాయి రెవెన్యూ అధికారుల అండతో కబ్జా చేసి, భూమికి యజమాని కావాలని చేసే ప్రయత్నంలో ఆలస్యంగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వే ప్రోగ్రాం తాలూకు అక్రమాలలో ఈ భూమిని సైతం హక్కు కల్పించుకొన్నారేమోనని గ్రామస్థులు (తరువాయి 4లో...)

# తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్



## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)
తెలుగువారి ఆత్మగౌరవానికి, ప్రపంచంలోనే తెలుగు ఉనికికి గౌరవమైన ప్రతిష్ట చేకూర్చిన మహనీయులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో టీడీపీ కార్యాలయం నందు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "రక్తదాన శిబిరం"ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 108 మంది వరకు రక్తదానం చేశారు.

# పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జనవరి 18)
పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం కొండపి నియోజక వర్గం, టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ తో కలిసి పాల్గొని స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది దేశంలోనే పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పథకాన్ని అమలు చేయగా, గత ప్రభుత్వంలో వాటి నిర్వహణ లేక అవి పాడైపోవడం జరిగిందని, మరలా ఈ ప్రభుత్వంలో మరల వాటిని వినియోగంలోకి తీసుకోవడానికి చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌తో పాటు లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ పై బాగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తూ రాష్ట్ర స్థాయిలో అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున వారికి బహుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఓడిఎఫ్ ను అమలు చేయడం జరుగుచున్నదని, ఇటీవల నూతనంగా ఇళ్ళ నిర్మాణాలు పేదలకు మంజూరు చేయడం జరిగిందని, వారికి కూడా మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఓడిఎఫ్ ప్లస్ కూడా అమలు చేస్తూ బహిరంగ మల విసర్జన లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తడి, పొడి చెత్తను వేరుచేస్తూ చెత్త నుండి విద్యుత్‌ను కుడా ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేలా కృషి చేయాలని మంత్రి అన్నారు. ఈ నెల నుండి వచ్చే 12 నెలల పాటు నెల కొక థీమ్ తో 12 మాసాలకు 12 థీమ్ లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ స్థాయి నుండి ప్రతి ఒక్కరూ అంకిత భావంతో భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాలు, గ్రామాలు పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలన్నారు. తొలుత తూర్పు నాయుడు పాలెంలో గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు, డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ విగ్రహాలకి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నాయుడు పాలెం గ్రామ సర్పంచ్ రవి కుమార్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)





# రైతులకు నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్

తెచ్చి తెలుగు వారందరికీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. సినీ రంగంలోనే కాక నిజ జీవితంలో కూడా నిజమైన నాయకుడిలా నిలబడ్డ వ్యక్తి ఎన్‌టీఆర్ అన్నారు.రంగులు పూసుకునే వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చారని ఎన్టీఆర్ ను హేళన చేశారని, కానీ ఆయనే తెలుగు రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారని గుర్తు చేశారు, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు, పేదలకు కూడు, గూడు, గుడ్డ వంటి సంస్కరణలు తెచ్చి పెట్టారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ లో కోటికి పైగా ప్రజలు అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకున్నారని చెప్పారు.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు షేక్ రియాజ్, కంది రవిశంకర్, మేయర్ సుజాత, మంత్రి శ్రీనివాసరావు, యక్కల తులసీరావు, వైవీ సుబ్బారావు, బీజేపీ నాయకులు ఈదర మోహన్, టీవీ శ్రీరాంమూర్తి, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు ముత్తన శ్రీనివాసరావు, బండారు మదన్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు, చిరంజీవి, రాజు విమల్, ఆర్ల వెంకటరత్నం, కే కుసుమకుమారి, నాలం నరసమ్మ, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, ప్రభావతి, కొక్కిలిగడ్డ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





# తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్




అనంతరం ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది, 12వేల మందికి పైగా అన్నదానం కార్యక్రమం ఏర్పాడు చేయడం జరిగినది.తదుపరి పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో పాల్గొని జనార్దన్ మాట్లాడుతూ తెలుగుజాతికి కీర్తిని తెచ్చి తెలుగు వారందరికీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. సినీ రంగంలోనే కాక నిజ జీవితంలో కూడా నిజమైన నాయకుడిలా నిలబడ్డ వ్యక్తి ఎన్‌టీఆర్ అన్నారు.రంగులు పూసుకునే వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చారని ఎన్టీఆర్ ను హేళన చేశారని, కానీ ఆయనే తెలుగు రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారని గుర్తు చేశారు, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు, పేదలకు కూడు, గూడు, గుడ్డ వంటి సంస్కరణలు తెచ్చి పెట్టారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ లో కోటికి పైగా ప్రజలు అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకున్నారని చెప్పారు.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు షేక్ రియాజ్, కంది రవిశంకర్, మేయర్ సుజాత, మంత్రి శ్రీనివాసరావు,




యక్కల తులసీరావు, వైవీ సుబ్బారావు, బీజేపీ నాయకులు ఈదర మోహన్, టీవీ శ్రీరాంమూర్తి, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు ముత్తన శ్రీనివాసరావు, బండారు మదన్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు, చిరంజీవి, రాజు విమల్, ఆర్ల వెంకటరత్నం, కే కుసుమకుమారి, నాలం నరసమ్మ, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, ప్రభావతి, కొక్కిలిగడ్డ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# షణ్ముఖ వెలుగు కథనానికి స్పందన





రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుండి ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలుప్రజలకు ఉపయోగ పడే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాల్సి ఉండగా ఇక్కడ గృహనిర్మాణ శాఖ అధికారి విధులు నిర్వహణలో బాధ్యతారహితంగా వ్యవహరించడం తగని పని కాదంటూ సంబంధిత అధికారిని మందలించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎక్కడ అసౌకర్యం కలిగించారాదని ఆయన హితవు చెప్పారు. ఉదయం కార్యాలయ వేళకి ముందుగానే గృహనిర్మాణ శాఖ జిల్లా పి.డి స్వయంగా వచ్చి పరిశీలించారు. అక్కడి నుండి ఆయన సంబంధిత అధికారికి ఫోన్ చేసి వివరం కోరారు. ఇక నుండి ఇలా బాధ్యతారహితంగా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రెచ్చిపోతున్న భూకబ్జాదారులు

ఆరోపిస్తున్నారు. హక్కు లేకుండానే అధికారుల పై ఒత్తిడి చేసి, రికార్డులలో ఎక్కించుకొని రాత్రికి రాత్రే భూయజమానులు అయిన చరిత్ర రీసర్వే లో గతంలో చాలా చోట్ల జరిగింది. సీలింగ్ అథారిటీ అయిన రెవెన్యూ డివిజనల్ అధికారి నిద్రావస్థలో ఉండటంతోనే కబ్జాకి పడగలు విప్పిందని, ఇకనైనా రెవెన్యూ అధికారులు రికార్డులు పరిశీలించి, అక్రమంగా భూమిని కాజేయలని ప్రభుత్వ భూమిలోకి ప్రవేశించిన వారి పై క్రిమినల్ చర్యలు తీసుకొని సదరు భూమిని ప్రభుత్వపరం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం




# విజేతలకు బహుమతులు అందజేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 18)

పట్టణంలోని మిస్టర్ టీ దుకాణం వద్ద రెండు రోజులుగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్యారమ్ బోర్డు పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ.10,016లు సలాం, మహేష్, ద్వితీయ బహుమతి రూ.7,116 మమ్ము, చంగల్ రాయుడు, తృతీయ బహుమతి రూ.5,116లు జోసఫ్, అఫ్రోజ్‌లు అందుకున్నారు. వీరికి బహుమతులను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలానిలు అందజేశారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.10,016 టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ద్వితీయ బహుమతి రూ.7,116 డేవిడ్ నాగభూషణం, చేకూరి సుబ్బారావు, తృతీయ బహుమతి రూ.5,116 లను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డిలు స్పాన్సర్‌లుగా నిలిచారు. ఈ పోటీలను చల్లగాలి జోసఫ్ నేతృత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో మిస్టర్ టి యాజమాన్యం శరత్, సునీల్, దీపక్, గౌస్ బాషా, హరి, రాజు, అఫ్రోజ్, వెంకటేష్, రాయుడు, నజీర్, హరి, బెస్తపాలెం బొడ్డు సుబ్బయ్య, షాహిద్, రంగా, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 18)

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా బాపట్ల జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక బాపట్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు లు, పోలీస్ సిబ్బంది సంయుక్తంగా కలిసి హెల్మెట్ ధరించడంపై వాహన చోదకులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి వి రంగారావు మాట్లాడుతూ వాహన చోదకులకు హెల్మెట్ ధరించటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వాహనాలు నడిపే వారు ఎటువంటి ట్రాఫిక్ నియమాలు పాటించాలి అనే అంశాల మీద అవగాహన కల్పించడం జరిగింది. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని ఆయన అన్నారు. బాపట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలని వాహన చోదకులు హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ పై ఇద్దరు మాత్రమే ప్రయాణం చేయాలని మద్యం తాగి వాహనం నడపరాదని ఆయన అన్నారు. మరొక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ...వాహన చోధకులు విధిగా ట్రాఫిక్ నియమాలను వాహనాలు నడపాలని మన బాపట్ల జిల్లాలో ఉన్నటువంటి హైవే రోడ్డులో విలేజ్ లకు వెళ్లే మార్గాలు కలుపుతూ ఏర్పాటు చేసినరని ఇలాంటి జంక్షన్ వద్ద ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాదాల్లో నివారించడానికి సహాయ పడాలని చిన్నపిల్లలకు తల్లిదండ్రులు వాహనాలను నడుపుటకు ఇవ్వరాదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ అంకమ్మరావు, కిషోర్ బాబు, రహదారి భద్రత రవాణా శాఖ ప్రభుత్వ డాక్టర్ నరేంద్ర, రవాణా శాఖ శాఖ, పోలీస్ సిబ్బంది, వాహన చోదకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)

జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు మూడో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రారంభించిన స్వర్ణ ఆంద్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి సిబ్బంది, పాఠకులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. అనంతరం గ్రంథాలయంలో పుస్తకాలు, ర్యాకులు, గ్రంథాలయ పరిసర ప్రాంతంలో దుమ్మూ ధూళి, చెత్త లేకుండా శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె సంపూర్ణమ్మ, పి ఇమ్మానుయేలు, యస్ అనిల్‌బాబు, పాఠకులు పాల్గొన్నారు.

## 11 సీట్లకు వైసీపీని ప్రజలు పరిమితం చేసినా ఆ పార్టీ నాయకుల బుద్ధి మారలేదు

మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 18)

వైసీపీ నేతలు సాక్షి మీడియా ముసుగులో పదే పదే విష ప్రచారం సాగిస్తున్నారని, మొన్నటి వరకూ వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగిస్తున్నామని చేసిన విష ప్రచారం బెడిసికొట్టిందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఇప్పుడు 9 గంటల ఉచిత విద్యుత్ ఎత్తివేస్తున్నామని మరో అసత్య ప్రచారానికి తెరలేపారన్నారు. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంలో ఎలాంటి మార్పులు లేవన్నారు. ఉచిత విద్యుత్ విషయంలో సాక్షి ప్రజలను తప్పు దోవ పట్టించాలని ప్రయత్నిస్తోందన్నారు. అసత్య వార్తలను ప్రచురించి, ప్రజలను తప్పుదోవ పట్టించే వారి పై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. జగన్ విధ్వంస పాలనకు, చంద్రబాబు సంక్షేమ పాలనకు మధ్య ఎంతో తేడా ఉందన్నారు.

## భీమవరంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 18)





మండల పరిధిలోని భీమవరం గ్రామ పంచాయతీ నందు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ మానవహారం , ప్రతిజ్ఞ చేయడం జరిగినది. అలాగే ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించడం జరిగింది. అలాగే జీపీడీపీ గ్రామ సభ ఫైనల్ గ్రామ సభ సర్పంచ్ మేడిద రాజమ్మ అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమానికి సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు ఎంపీటీసీ రమణయ్య, టిడిపి యూనిట్ ఇంచార్జ్ జి వి.చలపతిరావు పంతులు హాజరు అయ్యారు.

## ముగిసిన 28వ రాష్ట్రస్థాయి సపక్ తక్రా పోటీలు









(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 18)

28వ రాష్ట్రస్థాయి సపక్ తక్రా పోటీలు శనివారం ముగిసాయి. గెలుపొందిన క్రీడాకారులకు పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమన, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్‌లు బహుమతులను అందజేశారు. జనసేన నాయకులు హలచల్ జహీర్, నాగార్జున యాదవ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సపక్ తక్రా 28వ రాష్ట్ర స్థాయి పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. ఈ పోటీల్లో బాలుర విభాగంలో మొదటి స్థానంలో ప్రకాశం, రెండవ స్థానంలో కర్నూలు, తృతీయ స్థానంలో అనంతపురం, తూర్పుగోదావరి జాయింట్ జట్లు నిలిచాయి. అదే విధంగా బాలికల విభాగంలో మొదటి స్థానంలో తూర్పుగోదావరి, రెండో స్థానంలో ప్రకాశం, మూడో స్థానంలో అనంతపురం, విజయనగరం జాయింట్ జట్లు నిలిచాయి. ఈ కార్యక్రమంలో సపక్ తక్రా రాష్ట్ర కార్యదర్శి జి శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, వరికుంట్ల నిరంజన్, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గొల్లకందుకూరులో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి బ్రహ్మరథం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 18)

నెల్లూరు రూరల్ పరిధిలోని గొల్లకందుకూరు గ్రామంలో 11వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి ఇంటిలో హారతి ఇచ్చి, నుదుటున తిలకం దిద్దారు మహిళలు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు.





# శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసుల పాత్ర చాలా కీలకం

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)

ప్రకాశం జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు ప్రతి సంవత్సరం నిర్వహించే 15 రోజుల పాటు పునశ్చరణ తరగతులను (మొబిలైజేషన్) శనివారం పోలీసు కవాతు మైదానం నందు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకు నేందుకు ఈ మొబలైజేషన్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పునశ్చరణ తరగతులను జనవరి 18 నుండి ఫిబ్రవరి 04 వరకు నిర్వహిస్తున్నామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు ఎంతో బలమైనశక్తిగా పోలీసుశాఖకు ఉపయోగపడుతున్నారన్నారు. పోలీసు విధులను నిర్వహించినపుడు నిష్పక్షపాతంగా, అంకిత భావం, నిజాయితీతో వ్యవహరించి, ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. వీటితో పాటు రిజర్వు పోలీసుల వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శారీరక దారుఢ్యం మెరుగుపరిచేందుకు, అత్యాధునిక ఆయుధాల నిర్వహణ మరియు ఉపయోగంతో పాటు ఫైరింగ్, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్, వీవీఐపీ ఎస్కార్ట్స్, పీఎస్‌వో బాంబు స్క్వాడ్, బందోబస్త్ విధులు , మస్కట్రీ శిక్షణను అందించనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులు, అవసరాల దృష్ట్యా ఈ మొబిలైజేషనులో ఆర్మ్డ్ పోలీసులకు ఒత్తిడిని జయించేందుకు యోగా, వ్యక్తిత్వ వికాసాన్ని, ఆరోగ్యాన్ని, సైబర్ నేరాలపై అవగాహన, ఆర్థిక స్థితులను మెరుగుపర్చేందుకు ప్రణాళికా యుతంగా కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. సిబ్బంది యొక్క సమస్యలను విని తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏఆర్ సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామాలు అలవరచుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, డీపీఓ సిబ్బంది, ఆర్మ్ డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిద్దలూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

### యుగపురుషుడు అన్న ఎన్టీఆర్‌కు ఘన నివాళులు
### సామాజిక స్పృహ కలిగిన యువతను రాజకీయాల్లోకి తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్
### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జనవరి 18)

గిద్దలూరు పట్టణంలోని శ్రీ విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రివర్యులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, జోహార్ అన్న ఎన్టీఆర్ నినాదాలతో మహనీయుడిని స్మరించుకున్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు , బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సామాజిక ఉద్యమ నిర్మాత ఎన్టీఆర్ అని అలాగే సామాజిక స్పృహ కలిగిన యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి నిజాయితీగల నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని కొనియాడారు.

**ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది సహకారంతో నిర్వహించిన లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ, నందమూరి అభిమానులు 206 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు, బీజేపీ నాయకులు జేవి నారాయణ, పిడతల రమేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లవరప్పాడులో ఎన్టీఆర్ వర్ధంతి

(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జనవరి 18)

టంగుటూరు మండలం మల్లవరప్పాడు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా పనిచేసిన హయాంలో పేదలకు మేలుచేకూరిందని అటువంటి మహనీయుడు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా ఉన్నారని కొనియాడారు. దీంతో పాటుగా అక్కడే ఉన్న మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దామచర్ల సత్యతో పాటుగా గ్రామ సర్పంచి రాచగొర్ల వెంకటరావు, పార్లమెంటరీ టిడిపి పార్టీ టిఎన్ఎస్ఎఫ్ ఒంగోలు నియోజక వర్గ అధికార ప్రతినిధి పాటి బండ్ల రాజశేఖర్‌తోపాటుగా గ్రామ టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మహనీయుడు నందమూరి తారక రామారావుకి ఘన నివాళు లర్పించారు.



## నెల్లూరు నగరంలో భారీ ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 18)

ప్రజలందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ ఆంధ్ర సహకారం అవుతుందని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ శనివారం తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు నెల్లూరు నగరంలోని విఆర్సి నుంచి గాంధీ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. గాంధీ బొమ్మకు పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లాలో 722 గ్రామపంచాయతీ లతోపాటు మున్సిపాలిటీలో కూడా స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ చరిత్రలో సువర్ణ ఘట్టం

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 18)

"విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు" అనే నినాదానికి ప్రతిధ్వనిగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రూ. 11,440 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించినందుకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి సంతోషం వ్యక్తం చేశారు. ఈ చారిత్రక నిర్ణయాన్ని సాకారం చేయడంలో కేంద్ర ఉక్కు మంత్రి శ్రీ కుమారస్వామి నిరంతర కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈ కృషి ఫలితంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించడం విశాఖ ఉక్కు కర్మాగారానికి పునర్ వైభవానికి మేలుకొలుపుగా నిలుస్తుందని భావిస్తున్నాని అన్నారు. ఈ ప్యాకేజీ ఉద్యోగులకు, కార్మికులకు నూతన ఉత్సాహాన్ని నింపుతుందనీ. ఈ నిర్ణయం రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఒరవడిని సృష్టించబోతున్నందుకు ప్రధానమంత్రికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి

### – నందమూరి తారకరామారావు – రాష్ట్ర సాంఘీ, సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 18)

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు , మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతికి, తెలుగు భాషకి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి, స్త్రీలకు ఆస్తిలో వాటా ఉండాలని తెచ్చిన ఘనత, బలహీనవర్గాలకు ఇల్లు కట్టించిన గొప్పదనం అతనిదే అని రెండు రూపాయల కిలో బియ్యం మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టినది ఎన్టీఆర్ అని ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులే అని చెప్పిన నాయకుడు నందమూరి తారక రామారావు, ఎన్టీఆర్ ఒక ఆదర్శం, ఒక స్ఫూర్తి, ఆయన జీవితమే ఒక సందేశం, తెలుగు గంగ ప్రాజెక్టులో పట్టుబట్టి రాయలసీమ సాగునీటి అంశాన్ని చేర్చిన ఘనత కూడా ఎన్టీఆర్ దే, మొట్టమొదటిసారిగా అన్ని కులములు వారికి ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీలో ఉన్నత పదవులు కల్పించిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు ఆయన చేసిన కృషి ఫలితంగా ఈనాటికి బడుగు బలహీన వర్గాలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారు తెలుగువారు గర్వించదగ్గ వ్యక్తి అన్న తారక రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణ, మండవ మురళి మోహన్, మాజీ సర్పంచ్ కళ్ళ పల్లపోతు ప్రసాద్, సన్నబోయి నరసింహం, మోరుబోయిన మాల్యాద్రి, నేలపాటి బ్రహ్మయ్య, మండల తెలుగు యువత అధ్యక్షుడు తానికొండ మహేంద్ర, అనుమోలు సుధాకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## రక్తదానం కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పువ్వాడి



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 18)

పామూరు పట్టణంలోని సత్యనారాయణ స్వామి దేవస్థానంలో టిడిపి నాయకులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు. రక్త దాతలు రాహుల్ మట్లే, చుంచు కొండయ్య ధైర్యం చెప్పి పలు కార్యక్రమాల్లో పాల్గొని దానం చేసిన ప్రతి రక్తదానం ప్రాణ పరిస్థితిలో నిలుస్తుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 18)

పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం అందరి బాధ్యత అని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా కనిగిరి మునిసిపల్ కమిషనర్ డానియేల్ జోసెఫ్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ప్రజల జీవన విధానంలో భాగం కావాలని శుభ్రత అనేది ప్రజల ఆలోచనకు ప్రతిరూపం కావాలని కేవలం పారిశుద్ధ్య కార్మికులకు మాత్రమే బాధ్యత ఉంది అనుకోవద్దని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, స్వచ్ఛతను కాపాడటం అనేది మన అందరి బాధ్యత' అని అన్నారు.కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్ని విధాలా సహకారంతో ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ కనిగిరి గా తీర్చిదిద్దుకుందామని అన్నారు.ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేయడమైనది. జనవరిలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కొరకు ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటరీ సెక్రటరీలు, మెప్మా సిఎంఎం రఘు,మెప్మా సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, పుర ప్రజలు, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ రావాలి... వెనుకబాటు తనం పోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి

### కనిగిరిలో 23న జరిగే వెలిగొండ జలాల సాధన సదస్సును జయప్రదం చేయండి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 18)




కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో పాత్రికేయ సమావేశాన్ని శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న మధ్యాహ్నం రెండు గంటలకు రీ మోడల్ చేసిన సుందరయ్య భవనం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు కనిగిరి ఆర్ అండ్ బి కార్యాలయం నుంచి సుగునావతమ్మ హాస్పిటల్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడు గంటలకు సుగుణవతమ్మ హాస్పిటల్ సెంటర్ లో వెలుగొండ జలాల సాధన సదస్సు జరుగుతుందని ఈ సదస్సుకు ముఖ్య వక్తగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతారని తెలిపారు. వెలుగొండ రావాలి కనిగిరి ప్రాంతం వెనుకబాటు తనం పోవాలనే నినాదంతో ఈ సదస్సును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేసేందుకు రూ రెండు వేల కోట్లు, రెండో దశ పూర్తి చేసేందుకు మరో రెండు వేల కోట్లు నిధులను ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు ఈ సదస్సు వేదిక కానుంది అన్నారు. బడ్జెట్ తయారు చేయకముందే జిల్లాలోని ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి బడ్జెట్లో నిధులు కేటాయించేలా చొరవ చూపాలని కోరారు. పీసీ పల్లి మండలాన్ని, పామూరు మండలం మోపాడును వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలని డిమాండ్ చేశారు. అత్యంత వెనుకబడిన కనిగిరి ప్రాంత అభివృద్ధికి ఏకైక మార్గమైన వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయ్యేలా సాధన కోసం అన్ని వర్గాల వారు, ప్రజలు పోరాడేందుకు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం మొదటి నుంచి కృషి చేస్తుందని తెలిపారు. ఈ నెల 23న కనిగిరిలో జరిగే వెలుగొండ జలాల సాధన సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పి సి కేశవరావు, నాయకులు ఆర్ ఏడుకొండలు పాల్గొన్నారు.

# ప్రజలందరి భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన ప్రకాశం

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)

ప్రజలందరి భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన ప్రకాశము జిల్లా ఆవిష్కృతమవుతుందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మామిడిపాలెంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు – 1 గట్టున ఉన్న యోగా సెంటర్ సమీప ముళ్ళ చెట్లను తొలగించి పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం రోజున 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలోనే స్థానిక ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, వివిధ వర్గాల ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సంపన్నవంతమైన ప్రకాశం జిల్లా ఆవిష్కరణకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ ఒంగోలు నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. మామిడిపాలెం చెరువు కట్ట చుట్టూ శుభ్రం చేయించి ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరిసరాలను, పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా బాధ్యతయుతంగా పనిచేసే ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. మేయర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







## సిమ్లాలో గృహ పథకాలపై చర్చలు జరిపిన కమిటీ చైర్మన్ మాగుంట






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)

ఆధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్ ,ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం ఉదయం హిమాచలప్రదేశ్ రాజధాని సిమ్లాలో మిగతా కమిటీ సభ్యులతో కలసి గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలకు సంబంధించిన పలు కేంద్ర పథకాల అమలు పై అధికారులతో సమీక్షా సమావేశం, క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఉదయం రాష్ట్ర గృహ, పట్టణ శాఖ, సిమ్లా మునిసిపాలిటి, బ్యాంకు ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో స్మార్ట్ సిటీస్, అమృత్, స్వచ్ఛ్ భారత్ మిసన్లు, యన్‌బిసిసి, హడ్కో పి.యం. ఆవాస్ యోజన, పియం ఎస్వీ నిధి, నుడమ్, పియం ఈ బస్ పథకాల పనితీరు, మున్సిపల్ శాఖల సామర్థ్యం పెంపుదల, శిక్షణ, నిధుల వనరులు, అర్బన్ పట్టణాలలో నివాస ప్రమాణిక – నాణ్యత పెంపుదల అంశాల గురించి చర్చలు జరిపారు. సాయంత్రం పట్టణంలో కేంద్ర పథకాల అమలు జరుగుతున్న ప్రదేశాల క్షేత్ర సందర్శన జరిపారు. ఈ చర్చలలో ప్రతినిధులు కోరిన అన్ని సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని వారికి ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

## 27వ డివిజన్‌లో ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)

ఒంగోలులోని 27 డివిజన్‌లో కేశవ స్వామి పేట నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని. 27వ డివిజన్ యూనిట్ ఇన్చార్జి పప్పు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్లిపల్లి సురేష్, పి ఎస్ బాబు, డివిజన్ నాయకులు పాలూరి వెంకటేశ్వరరెడ్డి, జూటూరి కృష్ణ, ఎలవర్తి శంకర్, జి శివ, డి నారాయణ, వి వెంకటేష్, భాస్కర్, సతీష్, పి సిద్దయ్య, ప్రభు, కే లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేసిన అంచూరి




(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 18)

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అంచూరి వెంకటరెడ్డి పామూరు పట్టణం నందు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం అందించిన గోపాలపురం గ్రామ టిడిపి లెజెండ్ అంచూరి వెంకటరెడ్డి ఆ కార్యక్రమాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సృష్టించిన ఘనత ఒక ఎన్టీఆర్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. పేదల పాలిట ఎన్టీఆర్ దేవుడని ఆయన ఆశయాలు కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలపర్తి రమణయ్య, మాజీ ఏఎంసీ డైరెక్టర్ మౌలాలి ,హజరత్ గోపాలపురం టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# దళిత యువకుని బలవన్మరణంపై ఒంగోలు డిఎస్పీ విచారణ

### కారకులైన అమెరికాలో ఉన్న యువతులను అరెస్ట్ చేయాలి – దళిత నేత నీలం డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)





ఈ నెల 15వ తేదీన ఉప్పుగుండూరులో ఇతర కులాలచే వేధింపులు గురి కాపాడి బలవన్మరణం చెందిన కందుల ప్రవీన్ బలవన్మరణం కేసును ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాస్ రావు శనివారం విచారించారు. నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరులోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఆక్వా వ్యాపారి కందుల దానియేలు రెండో కుమారుడు కందుల ప్రవీణ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంటాం అని ఒంగోలుకు చెందిన ఇద్దరు యువతలు నమ్మించి మోసగించారు. ప్రవీణ్ హైదరాబాద్ లో బ్యాంకు అఫ్ అమెరికాలో ఉద్యోగం చేసేవాడు. ఈ క్రమంలో ఒంగోలు గోపాల్ నగర్‌కు చెందిన వాకా తిరుమలరావు కుమార్తె వాకా హరిణి లక్ష్మి ,ఒంగోలు కమ్మ పాలెం కు చెందిన యామిని చౌదరిలు ప్రవీణ్ తో పరిచయం పెంచుకున్నారు. గత ఐదు సంవత్సరాలగ హరిణి, లక్ష్మి తో ప్రవీణ్ ప్రేమాయణం నడిపాడు. ప్రవీణ్ తండ్రి వ్యాపారాస్తుడు కావడం తో సుమారు ముప్పై లక్షల రూపాయలు విడతల వారీగా ఈ ఇద్దరు యువత్తులు వారి అవసరాలకు తీసుకున్నారు. ఇంట్లో కూడా లక్ష్మి హరిణి తాను ప్రేమించుకుంటున్నాం అని తోరలో పెళ్లి కూడా చేసుకుంటాం అని చెప్పారు. కానీ ప్రవీణ్ డబ్బులు పెట్టుబడిగా అమెరికాలో ఎంస్ కోర్స్ పూర్తి చేసిన హరిణి లక్ష్మి మరియు యామిని చౌదరి ప్రోగబ్లమ్ తో అడ్డం తిరిగింది. ఇరు మధ్య ఈ మెయిల్స్, చాటింగ్, వీరు హైదరాబాద్ లో ఒకే రూమ్ లో పది నెలలు కలిసి ఉన్నారు. ప్రవీణ్ ఎస్సీ కులానికి చెందిన మాలవాడని పెళ్లి చేసుకోవద్దని హరిణి లక్ష్మి ని యామిని చౌదరి బ్రెయిన్ వాష్ చేసింది. యామిని చౌదరి కూడా హరిణి లక్ష్మి తో పాటు అనేక సార్లు ప్రవీణ్ కు ఫోన్ చేసి చావు ర లంజాకొడకా అంటూ అనేక సార్లు బెదిరించింది. నువ్ కానీ నాకు హరిణి కి మల్ల ఫోన్ చేసిన ని అంతు తెలుస్తాం అంటూ బండ బూతులు తిట్టేది. ని గురించి ని కుటుంబ సభ్యుల గురించి సోషల్ మీడియా మరియు ఇంస్టాగ్రామ్ ద్వారా ని కుటుంబ పరువు తీస్తామని ఫోన్ లో బెదిరించారు. అలాగే ప్రవీణ్ తండ్రి కందుల దానియేలు కు కూడా ఫోన్ చేసి ప్రవీణ్ హరిణి లక్ష్మి కు మరల ఫోన్ చేస్తే చంపేస్తాం అని యామిని చౌదరి ఫోన్ లో బెదిరించింది. ఈ నేపథ్యంలో మానసిక ఘర్షణ కు గురై మోసపోయానని గ్రహించి తన దగ్గర ముప్పై లక్షలు తీసుకొని చదువు పూర్తి కావడం కోసం హరిణి లక్ష్మి, యామిని చౌదరి తనను వాడుకున్నారని ప్రవీణ్ బాధ పడ్డాడు. తరువాత ప్రవీణ్ తండ్రి దానియేలును ఒంగోలు పిలిపించి వాకా తిరుమల రావు మరికొందరు బెదిరించారు. తరువాత ప్రవీణ్ తమను పెళ్లి చేసుకోమని వేధిస్తున్నాడని సైకో అని ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ మేడ శ్రీనివాస్ రావు ఉప్పుగుండూరుకు చెందిన కందుల దానియేలు వాకా తిరుమల రావు మరికొందరిని పిలిపించి విచారించారు. తనతో పరిచయం పెంచుకొని ప్రేమ పేరు తో సుమారు ముప్పై లక్షల రూపాయలు డబ్బు వాడుకొని ఫోన్‌లలలో బెదిరించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి తన కుటుంబం పరువు తీసిన వాకా తిరుమల రావు అతని కుమార్తె హరిణి లక్ష్మి ,స్నేహితురాలు యామిని చౌదరి లను శిక్షించాలని తన మెయిల్‌లో కూడా సూసైడ్ నోట్ పెట్టుకున్నాడు. ఈ ప్రవీణ్ బలవన్మరణం బీఎన్ఎస్ 108 ఎస్సీ ,ఎస్టీ యాక్ట్‌గా నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్లో నమోదు అయ్యింది. ప్రవీణ్ బలవన్మరణం చెందిన ఇంటి పరిసరాలను, సంఘటన స్థలిని డిఎస్పీ పరిశీలించారు. రక్త బంధువులను సాక్షులను దగ్గర ఉండి స్టేట్మెంట్ తీసుకున్నారు. ఒంగోలు డిఎస్పీ వెంట నాగులుప్పలపాడు ఎస్సై శ్రీకాంత్ కూడా ఉన్నారు. ప్రవీణ్ బలవనమారనైకి కారకులిన తిరుమల రావు హరిణి లక్ష్మి, యామిని చౌదరిలను అమెరికా నుండి తెప్పించి అరెస్ట్ చేయాలని మాల మహానాడు నాయుకులు దార అంజయ్య, కాకుమాను రవి, తానికొండ ఆనంద్ తదితరులు డిమాండ్ చేసారు.

# చిన్న వయసులో బాల్య వివాహాలు వద్దు

**- దామచర్ల నాగసత్యలత**

**ఒంగోలు మాతా శిశు వైద్యశాలలో ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)**

చిన్న వయసులోనే బాల్య వివాహాలు జరిగితే ఆడపిల్లలకు అన్ని ఇబ్బందులేనని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు సతీమణి దామచర్ల నాగసత్యలత అన్నారు. దామచర్ల నాగసత్యలత జన్మదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు మాతా శిశు వైద్యశాలలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్ల తల్లులకు పళ్ళు బ్రెడ్ ఇతర వస్తువులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే వారి భవిష్యత్తు బాగుంటుందని, చిన్న వయసులోనే గర్భం వస్తే పని ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని అన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు ఆలోచించాలని,18 ఏళ్లు దాటిన తర్వాత ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయాలని ఆమె సూచించారు. తన పుట్టినరోజు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి ఒకటే కావడం కొంచెం బాధ అయినా ఆయన పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. కార్పొరేటర్ తిప్పర మల్లి రవితేజ ఆధ్వర్యంలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో వారి కుమార్తె దామచర్ల అనీషా లక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలూరి వెంకటేశ్వరరెడ్డి, పప్పు శ్రీనివాసరావు, గుంటూరు రాంబాబు, తూము రాజేష్, స్వీట్ కొట్టు ఉమా, మాతా శిశు వైద్యశాల సూపర్ అటెండ్ డాక్టర్ టి వెంకట్రావు, లక్ష్మి, రవితేజ, ఆవుల రేవంత్, కోటా చైతన్య, జొన్న మహేష్, వెంకట్ సుధీర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## మండల టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి









**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 18)**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను ఉలవపాడు మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రమైన ఉలవపాడు పంచాయతీలో శనివారం రోజున స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు , పార్టీ నాయకులు ,కార్యకర్తలు నందమూరి తారకరామారావు చిత్రపటానికి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూనిఫాం పంపిణీ చేసిన మేయర్ సుజాత





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)**

ఒంగోలు నగర పాలక సంస్థ నందు 153 రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికులు, నాలుగో తరగతి ఉద్యోగులకు యూనిఫాంను నగర మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు అందజేశారు. మగవారికి ప్యాంటు షర్టు , టవల్స్, స్త్రీలకు శారీస్, టవల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిచ్చయ్య, తదితర మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర...స్వచ్ఛత దివస్ కార్యక్రమం

**ప్రజలకు ఉపయోగకరం**

**ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు**



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 18)**

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో జరిగిన అవగాహనా ర్యాలీలో గ్రామంలోని వీధులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలియ జేసి ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను, ప్లాస్టిక్ వస్తువుల నిషేధం యొక్క ఆవశ్యకతను వివరించిన ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు ,బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. గ్రామంలో స్వచ్ఛత ర్యాలి అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే జారీచేయబడిన విధంగా గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది చేత స్వచ్ఛత దివాస్ యొక్క ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తుల కోరిక మేరకు సెక్రటరీ పి వేంకటేశ్వరరావు, గ్రామ పెద్దలతో కలిసి గ్రామానికి బయట ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును కూడా సందర్శించి, డంపింగ్ యార్డు నిర్వహణకు సరైన పద్ధతిలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు. కార్యక్రమంలో గ్రామ టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండపి నియోజకవర్గ ప్రజలకి, దామచర్ల కుటుంబానికి రుణపడి ఉంటా

**- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి**





**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 18)**

కొండపి నియోజకవర్గంలో తనను మూడుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిపించి తనను మంత్రిగా చేసిన నియోజకవర్గ ప్రజానీకానికి, దామచర్ల కుటుంబానికి తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపూడి బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చేరెడ్డి నర్సారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి ప్రసంగిస్తూ ఆనాడు పెద్దాయన స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు మంత్రిని చేసిన కొండేపి నియోజకవర్గ ప్రజానీకానికి, నన్ను మూడుసార్లు గెలిపించి మంత్రిని చేసిన మీ అందరికీ నేను రుణపడి ఉంటాను అని సభాముఖంగా తెలియజేశారు, మర్రిపూడి మండలంలో పెద్దాయనతో ప్రారంభించి ఈరోజు వరకు గ్రామాల్లో అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు,ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తున్న ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అన్నారు,రాష్ట్రంలో కోటికి పైగా సభ్యత్వం ఉన్న పార్టీ టిడిపి పార్టీ అని సభ్యత్వం తీసుకొని ప్రమాదవశాస్తూ ఏమి జరిగినా ఐదు లక్షల నుండి 10 లక్షలు బీమా ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుల్ కే దక్కుతుందని కొనియాడారు, మర్రిపూడి మండలంలో పదివేలకు పైగా సభ్యత్వాలు చేసిన మండల నాయకత్వానికి, గ్రామ నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు,అన్న స్వర్గీయ ఎన్టీ రామారావు సినీ రంగాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. కృష్ణుడిగా, రాముడుగా అనేక పాత్రల పోషించి ఆదర్శంగా నిలిచిన నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు,నీటి సంఘం అధ్యక్షులు సారెడ్డి నరసింహారెడ్డి, మాజీ మండల పార్టీ కన్వీనర్ యర్రంరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి గ్రామ అధ్యక్షులు సార్‌రెడ్డి ఓబుల్‌రెడ్డి, విద్య కమిటీ చైర్మన్ సాయి చందు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గోపిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, చిలకల కొండారెడ్డి, లెక్కల భాస్కర్, పాలడుగు రమేష్, డీలరు మల్లెల శ్రీను, కొప్పోకు వెంకటేశ్వర్లు, మందాటి బాలకోటయ్య, మాకినేని శ్రీను,గుండపునేని శ్రీను, సారెడ్డి యోగిరెడ్డి, సారెడ్డి పుల్లారెడ్డి,చేరెడ్డి నర్సారెడ్డి, చేరెడ్డి సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, బీసీ నాయకులు కొనిదెన మోహన్ రావు, బాల నరసింహం, ఎస్సీ నాయకులు గురిజాల రాజేష్, బోదాల ప్రభుదాస్, మద్దూరి దాసు మండలంలోని పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల పార్టీ కన్వీనర్ చేరెడ్డి నర్సారెడ్డి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీ రామారావు 29వ వర్ధంతి వేడుక

**(షణ్ముఖ వెలుగు, సర్వేపల్లి, జనవరి 18)**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రమైన మనుబోలులో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు ఘన నివాళు లర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే ఎన్టీఆర్ జోహార్లంటూ పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు ముందుగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వర్గీయ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు ప్రతిమకు పూలమాలు వేసి నివాళులర్పించారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సభలో దివంగత స్వర్గీయ ఎన్టీ రామారావు తో తన రాజకీయ ప్రయాణం గురించి మాట్లాడారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎన్టీ రామారావు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మండల వ్యవస్థ తీసుకొచ్చారని కొనియాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అటు పోలవరం టు అమరావతి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కితాబు నిచ్చారు తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి, పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సర్వేపల్లి ఇంచార్జ్ బల్లేపల్లి సురేష్ నాయుడు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు ముంగర విజయభాస్కర్ రెడ్డి, కనుపూరు కాల్వ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వర్ధినేని మస్తాన్ నాయుడు, కరియాల మధు నాయుడు, కరియాల మురళి నాయుడు, రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్, కలికి రమేష్ రెడ్డి, కలికి సుధీర్ రెడ్డి, పచ్చిపాల శ్రీకాంత్ రెడ్డి, కడివేటి పురంధర్ రెడ్డి, రేవూరు సుమంత్, చెన్నూరు గిరి, వెడిచర్ల వెంకట రమణారెడ్డి, కలికి వేణురెడ్డి, పొన్నూరు అశోక్, నీటి సంఘ అధ్యక్షులు ఏలూరు కోదండరామిరెడ్డి, ఇనమడుగు వేణురెడ్డి, అమీర్ భాష(అక్కంపేట), కలికి రమేష్‌రెడ్డి, కలికి సుధీర్‌రెడ్డి, సాని వెంకటరమణయ్య, రావుల అంకయ్య, మోపూరు ధనుంజయరెడ్డి, రావుల జితేంద్ర, ఎంట్రపల్లి మల్లికార్జున్, యంట్రపల్లి మహేంద్ర, శివుడు, రాజా గౌడు, చింతల వెంకటేశ్వర్లు, జలీల్, సతీష్, వెందోటి భాస్కర్‌రెడ్డి, పచ్చిపాలచంద్ర శేఖర్, కసిరెడ్డి సునీల్‌రెడ్డి, అల్లా బక్షు రెడ్డి, యాళ్ల యానాది నాయుడు, రవి రెడ్డి, పొట్టేళ్ల ప్రసాద్, వీరంపల్లి చిట్టీ బాబు, ప్రసాద్, దామోదర్‌రెడ్డి, కలికి వేణు రెడ్డి, రవి, పుట్టా మస్తాన్, వేణుంబాక సునీల్, పిడూరు సురేష్, సర్వేపల్లి శివకుమార్, మామిడి ప్రసాద్, ఈదగాలి శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జనవరి 18)**



చేజర్ల మండలంలోని నాగుల వెల్లటూరు గ్రామంలో సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి గారి ఆధ్వర్యంలో తెలుగువారి ఆత్మగౌరవానికి పత్రిక అయిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపు వారు నిర్వహించిన భారీగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి రక్తదానం చేయించి వస్త్ర దానం, పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చేజర్ల సొసైటీ అధ్యక్షుడు, టిడిపి నాయకులు భూధళ్ల వీరరాఘవరెడ్డి, సోమశిల కాలువ 24ఎల్ అధ్యక్షుడు ఉడత హజరత్తయ్య, ఎస్సీ సెల్ టిడిపి నాయకులు సోమవరపు హజరత్తయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నజీర్, మస్తాన్, ఎంపీటీసీ మస్తాన్, రాజాల ఆదినారాయణరెడ్డి, అంకయ్య నాయుడు, వావిలేరు గ్రామ సర్పంచ్ రాంబాబు, క్లస్టర్ ఇంచార్జ్ శివ చౌదరి, రవి కలువాయి, టిడిపి మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

**స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా చీపురు పట్టిన మంత్రి డాక్టర్ స్వామి**





**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 18)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం మండల కేంద్రమైన మర్రిపూడి బస్టాండ్ సెంటర్ లక్ష్మీ నరసింహ స్వామి కమాన్ దగ్గర మంత్రి స్వామి స్వయంగా చీపురు పట్టి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా మంత్రి చీపురుతో కొంతసేపు చెత్తను ఊడ్చి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అధికారులు, నాయకులు, మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ చిరంజీవి, డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ బాల శేఖర్, కొండపి సీఐ సోమశేఖర్, తాసిల్దార్ జ్వాలా నరసింహారావు, ఎంపీడీవో, ఎస్ఐ రమేష్ బాబు, ఏపిఎం కోటేశ్వరరావు, ఆర్ఐ శ్రీనివాసులు, ఏపీవో రాంబాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సర్పంచ్ కదిరి భాస్కర్, డ్వాక్రా సంఘాల మహిళలు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జనవరి 18)**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా చేజర్ల మండల కేంద్రంలో జిల్లా టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ రావి పెంచలరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్టాండ్ ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళు లు అర్పించి, అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు లాయర్ చుండి చెన్నకృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు తూమాటి పాపిరెడ్డి, దొడ్డంరెడ్డి హజరత్‌రెడ్డి, తుమ్మల మల్లెంకొండారెడ్డి, సోమశిల దక్షిణ కాలువ చైర్మన్ రావి ప్రసాద్‌రెడ్డి, తెలుగు యువత నాయకులు రావి కృష్ణారెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పువ్వాడి శ్రీనివాస్‌రావు, ముస్లిం మైనారిటీ షేక్ దావుద్, షేక్ లతీఫ్, బీసీ నాయకులు ఉడతా పెంచలయ్య, రంపాటి ప్రసాద్, ఎస్సీ సెల్ నాయకులు ఆత్మకూరు పెంచలయ్య, ఆత్మకూరు గోవింద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ఆధ్యుడు ఎన్టీఆర్ కందుల రామిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, పొదిలి, జనవరి 18)

ఆంధ్రుల ఆరాధ్య దైవం, చరిత్ర మరువని కథానాయకుడు, ప్రజా నాయకుడు, పేదల పెన్నిధి స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు వర్ధంతిని మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లో , పొదిలి పట్టణంలోని పెద్ద బస్టాండ్ వద్ద తెలుగుదేశం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలోతెలుగుదేశం నాయకులు పూలమాలలు వేశారు. మార్కాపురం జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. పొదిలిలోని పెద్ద బస్టాండ్ సెంటర్లో ఉన్న అన్న విగ్రహానికి పొదిలి పట్టణ తెలుగుదేశం నాయకులు పూలమాలలు సమర్పించి అనంతరం పొదిలి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ నటుడుగా సుమారు 300 పైగా చిత్రాలలో నటించి సాంఘికం జానపదం పౌరాణిక చిత్రాలతో అసమాన్య విజయాలు సాధించారని, అదేవిధంగా తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి పీఠం అధిరోహించి రికార్డు సృష్టించారని,సంక్షేమ పథకాలకు ఆధ్యుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అని వారు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే మొదటి సంతకమే రెండు రూపాయలు కిలో బియ్యం పథకం పై పెట్టారని, మండల కమిషన్ సిఫార్సులను అమలు చేసి బడుగు బలహీన వర్గాల పాలిటి దైవం అయ్యారని, స్త్రీలకు ఆస్తిలో సమాన వాటా కల్పించిన ఘనత కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారిని ఇలా ఎన్నో పథకాలకు ఆధ్యుడు అన్నగారిని చరిత్ర మరువని చరిత్ర అన్న సొంతమని ఈ సందర్భంగా అన్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం నాయకులు మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, టిడిపి పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఫుడ్ కార్పొరేషన్ మాజీ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, మాజీ శివాలయం ట్రస్టు బోర్డు మెంబర్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం భాష, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ షబ్బీర్, పొదిలి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, బెల్లంకొండ శ్రీనివాసులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.








## మార్కాపురం పట్టణ బిజెపి అధ్యక్షుడిగా పాదర్తి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 18)

మార్కాపురం పట్టణంలోని స్థానిక దోర్నాల బస్టాండ్ సమీపంలోనీ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం మార్కాపురం మండల ఎన్నికల పరిశీలకులు బొచ్చు మల్లారెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం మండల బిజెపి పట్టణ అధ్యక్షుడిగా పాదర్తి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాదార్తి ఆంజనేయులు మాట్లాడుతూ, మార్కాపురం పట్టణంలో భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలో తీసుకెళ్లి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పీవీ కృష్ణారావు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బొంతల కృష్ణ, జిల్లా కార్యదర్శి చిన్నయ్య, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కి నివాళులర్పించిన మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పిఎస్ఆర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)

టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఒంగోలులోని ఎన్టీఆర్ విగ్రహానికి మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షుడు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్) పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి బడుగు, బలహీన వర్గాలకు ఎన్టీఆర్ అండగా నిలిచారన్నారు. పేదలకు పక్క గృహాలు కిలో బియ్యం 2 రూపాయలకే అందించిన ఘనత నందమూరి తారకరామారావు అని అన్నారు.

## దామచర్ల నాగసత్యలతకి పుట్టినరోజు శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు అభివృద్ధి ప్రధాత, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు సతీమణి నాగసత్యలత పుట్టినరోజు సందర్భంగా నివాసంలో దామచర్ల నాగసత్యలతకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం, ఇలాగే మరెన్నో పుట్టిన రోజులు జరుపుకుంటు, ఒంగోలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు.

## ఉగ్ర అన్న మెగా టోర్నమెంట్ కార్యక్రమంలో బహుమతి ప్రధానం చేసిన పువ్వాడి, యారవ




(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 18)

పామూరు పట్టణంలో ఉగ్ర అన్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఫైనల్, గెలిచిన పేట బాయ్స్‌కి మొదటి బహుమతి రూ.50,116 కోటపాటి జనార్ధన్‌రావు, (టీడీపీ రాష్ట్ర కార్యదర్శి) స్పాన్సర్ చేయగా పామూరు మండలం టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందించడం జరిగింది. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు వారిని సాలువతో సన్మానించారు. పట్టణ అధ్యక్షుడు ఖజా రంతుల్లా ఆరో వార్డు మెంబర్ పిడుగు శ్రీనివాసులు, లక్ష్మి నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, అడుసుమల్లి ప్రభాకర్, పోక వినోద్, పోలేపల్లి హరి, డోలా శేషాద్రి, మట్లే రాహుల్ యాదవ్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం కల్పించాలి

ఏఐకెఎస్ ప్రకాశం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి డిమాండ్




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 18)

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అందుకు తగిన చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏఐకెఎస్ ప్రకాశం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే వీరారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక దర్శి చెంచయ్య భవనం నందు ఏపీ రైతు సంఘం ( ఏఐకేఎస్ ) కనిగిరి నియోజకవర్గ సమితి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2022 2023వ సంవత్సరంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర భద్రత చట్టం కల్పించాలని 13 నెలల పాటు దేశంలోని రైతు సంఘాలన్నీ సమ్మెను నిర్వహించగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర భద్రత చట్టం కల్పిస్తామని పార్లమెంట్లో ప్రధాన నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ మేరకు సమ్మె విరమించడం జరిగింది. హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న పార్లమెంట్లో ఈ గిట్టుబాటు ధర చట్టం అమలుకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పంజాబ్ రాష్ట్రానికి చెందిన రైతు నాయకుడు దలైవాలే గత 50 రోజులుగా హర్యానా రాష్ట్ర సరిహద్దు వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. దలైవాలే ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుండడంతో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వనికి సమస్య పరిష్కరించాలని సూచించిన కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఆయనకు మద్దతుగా దేశంలోని రైతు సంఘాలు రైతు కూలీ సంఘాలు అలాగే కేంద్ర కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు . ఈ సమావేశానికి కనిగిరి నియోజకవర్గం రైతు సంఘ అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో సిపిఐ కనిగిరి నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ యాసిన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్ మౌలాలి, నియోజకవర్గ రైతు సంఘం నాయకులు పేరం రఘునాథరెడ్డి, స్థానిక రైతు నాయకులు రమణయ్య, కోటయ్య, రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళి ఎంపీటీసీ దార్ల యలమందమ్మ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 18)

మండల కేంద్రమైన ఉలవపాడులో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఉలవపాడు ఎంపీటీసీ దార్ల యలమందమ్మ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డ్ మెంబర్ టీ మాల్యాద్రి, విమల, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెలుగొండ జలాల సాధన సదస్సును జయప్రదం చేయండి

స్థానిక ప్రజలకు పిలుపునిచ్చిన కంభం మండల సిపిఎం నాయకులు

(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 18)



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 23న కనిగిరి పట్టణం నందు వెలుగొండ ప్రాజెక్టు వెంటనే పూర్తి చేయాలని కోరుతూ వెలుగొండ జలాల సాధన సదస్సు జరుగుతుంది. ఈ సధస్సుకు సిపిఎం పార్టీ కేంద్ర పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలియజేశారు. సదస్సు కరపత్రాన్ని కంభం పట్టణం కందులాపురం రోడ్డులోని భవననిర్మాణ కార్మికసంఘం కమిటీ ఆఫీసులో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కంభం మండల నాయకులు షేక్. అన్వర్ మరియు షేక్. ఖాజావలి మాట్లాడుతూ నిత్యం కరువు కాటకాలు, వలసలకు గురవుతూ కనీసం రక్షిత మంచినీరు కూడా లేక దుర్భిక్ష ప్రాంతం గా ఉన్న పశ్చిమ ప్రకాశం జిల్లా అభివృద్ధికి వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం అత్యంత ఆవశ్యకం అన్నారు. 1991లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును 1740 కోట్లతో నిర్మించ తలపెట్టి 1996లో ప్రాజెక్టు శంకుస్థాపన చేసింది నాటి నుండి నేటి వరకు ప్రాజెక్టు నిర్మాణ అంచనాలు సవరిస్తూ పెరుగుతున్నాయి తప్ప బడ్జెట్లో సరిపడ నిధులు కేటాయించకపోవడంతో 28 సంవత్సరాలు పూర్తయిన ప్రాజెక్టు పూర్తి కాకపోవడానికి ప్రధాన కారణం పాలకులకు పశ్చిమ ప్రాంతం ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని చిన్న చూపే కారణం అని ఆయన అన్నారు. దేశంలోనే అత్యంత తక్కువ ఖర్చుతో గరిష్ట ప్రయోజనాలు వచ్చే ఈ ప్రాజెక్టును పూర్తి చేయడంలో పాలకుల చిత్తశుద్ధి లోపంగా ఉందని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 2024-25 సంవత్సరంలో 3,450 కోట్ల ఖర్చుతో ప్రాజెక్టు నిర్మాణం పనులు మొదలయ్యాయని 2024- 25 బడ్జెట్ నాటికి 6,230 కోట్లు ఖర్చు చేశారని సవరించిన అంచనా ప్రకారం మరో 3,595 కోట్లు కేటాయిస్తే ప్రాజెక్టు పూర్తవుతుంది ప్రభుత్వం ప్రకటించింది. నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ 1,002 కోట్లు ఇవ్వాల్సి ఉందని, రెండు సంవత్సరాల్లో ప్రాజెక్టును పూర్తి చేసి వరదల సీజన్ నాటికి నీరు అందిస్తామని ప్రకటించింది. ప్రాజెక్టులో కీలకమైన రిజర్వాయర్ నిర్మాణం అప్రోచ్ కెనాల్ 2019 నాటికి పూర్తయ్యాయని, రెండు టెనల్స్ పనులు 80శాతం పూర్తయ్యాయని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతం చేయడం లేదని, అందుకు అనుగుణంగా ప్రాజెక్టు నిర్మాణానికి బడ్జెట్లో కేటాయింపులు కూడా కేవలం 394 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని అన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంత అభివృద్ధికి వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వచ్చే బడ్జెట్లో ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయుటకు అవసరమైన నిధులు వచ్చే బడ్జెట్లో ప్రభుత్వం కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని ఈసారైనా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కు నిధులు కేటాయించాలని, పనులు వేగవంతం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వెలుగొండ జలాలను పశ్చిమ ప్రకాశం ప్రజలు సాధించేందుకు జరిగే పోరాటంలో రాజకీయాలకతీతంగా అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు షేక్ అన్వర్, షేక్ ఖాజావలి, షేక్ రసూల్, స్థానికులు షేక్ సుభాని, సయ్యద్ కొత్తూరు, పిక్కిలి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 18)

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం హనుమంతునిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి నిర్వహించారు. వ్యవస్థాపక తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్ధంతి సందర్భంగా హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరపతిరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 23 పంచాయతీల అధ్యక్ష కార్యదర్శులు, తెలుగుదేశం నాయకులు, మహిళా సోదరీమణులు పాల్గొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్‌కు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, కుందూరు నారాయణరెడ్డి, మురహరి నరసయ్య, షావలి చిన్న వెంకటేశ్వర్లు,చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, మల్లెబోయిన గంగరాజు బలసాని కోటయ్య , తాతపూడి బుజ్జి,మాసిపోవు ఎర్రయ్య, మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి పిచ్చిరెడ్డి, కాటేపల్లి చిన్నఆవులయ్య గుమ్మ చిన్నకొండయ్య, బూచి కోటిరెడ్డి బెల్లంకొండ నాగూరు ముక్కు వెంకటేశ్వర రెడ్డి ముక్కు శ్రీనివాసరెడ్డి కుందూరు నారాయణరెడ్డిమల్లెల తిరుపతయ్య శ్యామల పుల్లారెడ్డి సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి డాక్టర్, కొమ్మర్ల అచ్చయ్య గంటా రవీంద్రారెడ్డి, పెంచికల రామకృష్ణ పరిసపోగు యేసయ్య గాయం సుబ్బయ్య మూరక శ్రీనివాసరెడ్డి రాజేష్ సుబ్బు మీసేవ సుధాకర్, నాగంపల్లి సుబ్బయ్య, తదితర తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొని స్వర్గీయ నందమూరి తారక రామారావుకి పూల మాల వేసి నివాళులర్పించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మంత్రి నారాయణ దత్తత డివిజన్లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 18)
అన్నదాన కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, 9 నెలలోనే అధికారాన్ని చేపట్టి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని టిడిపి సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ దత్తత తీసుకున్న 13వ డివిజన్ యలమవారిదిన్నెలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తో పాటు స్థానిక నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా నెల్లూరు నగరంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచనల మేరకు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త అన్న ఎన్టీఆర్ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 18)
నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్ పొదలకూరు రోడ్డు నందు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘననివాళులు అర్పించారు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుదిశలా ఎలుగెత్తి చాటిన కారణజన్ముడు అన్న ఎన్టీఆర్ అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. రాజ్యాధికారం అనేది కోటీశ్వరులు సొంతం కాదు రాజ్యాధికారం అనేది సామాన్యులకు మరియు పేదవారికి మేలు చేయాలని చెప్పిన మహానేత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ మన్నెం పెంచల నాయుడు, డివిజన్ ఇంచార్జీ కరణం హాజరత్ నాయుడు, బుజ్జయ్య నాయుడు, రమేష్ నాయిడు, అనంతనేని బాబు, శ్రీనివాసులు, బలరాం నాయుడు, నాని, రాజేష్, రమణయ్య, ఆనంద్, మౌలాలి, నిర్మలమ్మ, కళ్యాణి, ప్రసాద్, పెంచలయ్య, జనార్ధన్, బాబీ, మురుగ, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)
జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు ది.18.01.2025 మూడో శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రారంభించిన స్వర్ణ ఆంద్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి , పాఠకులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. అనంతరం గ్రంథాలయంలో పుస్తకాలు, ర్యాకులు, గ్రంథాలయ పరిసర ప్రాంతంలో దుమ్మూ ధూళి, చెత్త లేకుండా శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె సంపూర్ణమ్మ, పి ఇమ్మానుయేలు, యస్ అనిల్ బాబు, పాఠకులు పాల్గొన్నారు.

## శాసనసభ్యుల్లో రక్తదానం చేసిన ఏకైక ఎమ్మెల్యే ఉగ్ర జయహో ఉగ్ర నరసింహ అంటున్న ప్రజలు




(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 18)
కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో నెల్లూరు రోడ్డు నందు సత్యనారాయణస్వామి దేవస్థానంలో మాజీ ముఖ్యమంత్రి నట చక్రవర్తి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ 164 నియోజకవర్గాలలో శాసనసభ్యులు చేయని మహోత్తమ కార్యక్రమం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ,కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు కాజా రహమతుల్లా, మండల యువత అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు ,రెండవ ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ,అడుసుమల్లి ప్రభాకర్, మెంట నరసింహారావు, 6వ వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు, నర్సింగ్ సాంబయ్య, వాయునేని రాఘవ ,మాజీ సర్పంచ్ డివి మనోహర్ ,బిజెపి నాయకులు కొండి శెట్టి రమణయ్య ,జనసేన నాయకులు రహీముల్లా ,టిడిపి ,జనసేన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సీఐ సుబ్బరాజును కలిసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 18)
అద్దంకి పట్టణ సీఐగా నూతనంగా పదవీ బాధ్యతలు బాధ్యతలు స్వీకరించిన సీఐ సుబ్బరాజుని శనివారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేదల గుండెల్లో చెరగని ముద్రగా ఎన్టీఆర్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 18)
కళా పోషకులు ఆంద్రుల ఆరాధ్యదైవం మహా నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి ఘనంగా శనివారం జరిగింది. ఈ వర్ధంతి సందర్భంగా స్థానిక టీడీపీ ఇన్ చార్జి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో లెజండరీ బ్లడ్ క్యాంప్ ను ఓపెనింగ్ చేశరు.

**లెజెండరీ బ్లడ్ క్యాంప్ కు విశేష స్పందన**

**రక్తదానం చేసిన కూటమి నాయకులు**

ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పేదల పెన్నిధి ఆంద్రుల ఆరాధ్య దైవం మన అన్న ఎన్టీఆర్ అన్నారు. పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పదకాలు అందించి పేదల గుండెల్లో చెరగని ముద్రగా నిలిపోయారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, అనంతరం ఏర్పాటు చేసిన లెజెండరీ బ్లడ్ బ్యాంక్ ను ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా భారీగా కూటమి నాయకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని ఎరిక్షన్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ కూటమి నాయకులు కన్వీనర్ చేకూరి సుబ్బారావు, రెంటపల్లి సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






## ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభం

**ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందులు దుర్గేష్, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ 18, 19, 20 మూడు రోజుల పాటు అత్యంత ఘనంగా జరగనున్న పక్షుల పండుగ**




(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, జనవరి 18)
18,19,20 మూడు రోజులపాటు పక్షుల పండుగ అత్యంత ఘనంగా జరగనుంది. నేలపట్టు, అటకానితిప్ప, భీముని వారి పాలెం,సూళ్లూరుపేట,శ్రీ సిటీ లో సందర్శకులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కనుల విందు చేస్తున్న,ఫ్లెమింగో బర్డ్స్, పెలికాన్(గూడబాతు), నారాయణ పక్షులు,నీటి కాకులు,పెయింటెడ్ స్టార్క్,ముక్కు కొంగలు లాంటి అనేక పక్షి జాతులు. ఏపీకి పర్యాటక శోభ వచ్చేసింది, శనివారం నుండి మూడు రోజులపాటు ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 జరగనుంది. ఐదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ వేడుకలకు ప్రకృతి,సంస్కృతి, జీవవైవిద్యాల మహోత్సవంగా జరగనున్నాయి, తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఐదు ప్రాంతాలలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు,ఈ ఫెస్టివల్ ద్వారా పక్షుల అభయారణ్యం గురించి అవగాహన కల్పించడం,రాష్ట్రానికి పర్యాటకులును రప్పించడం, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుని సుదీర్ఘకాలం తర్వాత జరగనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది, మూడు రోజుల్లో మొత్తం ఆరు లక్షల నుండి ఏడు లక్షల మంది పర్యాటకులు వస్తారని అంచనా వేస్తున్నారు.

## క్యాన్సర్ రోగికి ఆర్థిక సాయం అందించిన ఆకుపాటి

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 18)
పామూరు పట్టణంలోని అంకాలమ్మ వీరికి చెందిన పత్తి అంకయ్య నోటి సంబంధిత క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తన మిత్రుల ద్వారా తెలిసిన వెంటనే ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు పామూరు రెండవ ఎంపిటిసి ఆకుపాటి వెంకటేష్ వారి స్వగృహమునకు వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం మానవసేవే మాధవసేవగా భావించి స్వర్గీయ ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా వైద్యం ఖర్చుల నిమిత్తం అంకయ్యకు రూ.5,116 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్క తిరుపతయ్య, ఇంద్ల నరసింహారావు, లంజనోడు రాంమూర్తి, జంతిక శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్‌కు ఘన నివాళి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 18)
మండలంలోని అలాగాయపాలెం, పాత రెడ్డిపాలెం, కొత్త రెడ్డిపాలెంకు చెందిన టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఉలవపాడు మెయిన్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కందుకూరు టిడిపి భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి పాలెంకు చెందిన టిడిపి నాయకులు పెల్లేటి వెంకటరామిరెడ్డి, గుమ్మడి శ్రీనివాసులురెడ్డి, కోమట్ల శ్రీనివాసరెడ్డి, కోమట్ల వెంకట్ , టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్నేటికోట అడ్డరోడ్డు వద్ద ఆర్టీసీ బస్సుకు భారీ అగ్నిప్రమాదం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 18)
మండల పరిధిలోని మన్నేటికోట అడ్డరోడ్డు వద్ద హైవేపై శనివారం వేకువ జామున 3 గంటల సమయంలో ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు భారీ అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ బస్సు 19 మంది ప్రయాణికులతో తిరుపతి నుండి తిరువూరు వెళుతుండగా ఉలవపాడు మనేటికోట అడ్డరోడ్డు వద్దకు రాగానే బస్సుకు ఒక్కసారిగా మంటలు చెలరేగాయని స్థానికులు తెలియజేశారు. డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సును ఆపి వేయడంతో బస్సులోని 19 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడటం జరిగింది. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. బస్సు పూర్తిగా మంటలో ధగ్ధం అవ్వడం జరిగిందని స్థానికులు తెలిపారు.

## ఉలవపాడులో స్వచ్ఛ ,ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఎంపీడీవో ఎన్ విజయ




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 18)
మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామపంచాయతీ నందు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు మండల పరిషత్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలి, మరియు మానవ హారము కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ విజయ, ఈవోపిఆర్డి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కె వీరయ్య, మూడు గ్రామ సచివాలయం సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన ప్రీమియర్ లీగ్ 2 బహుమతులు ప్రదానం చేసిన జనసేన సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు




(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 18)
సంక్రాంతి పండుగ సందర్భంగా పెదఇర్లపాడు గ్రామంలో రాయల్ నగర్ కాలనీ ,మదాసు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ నుంచి జరుగుతున్న జనసేన ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్ విజవంతంగా ముగిసింది. ఫైనల్స్ అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిసిపల్లి మండల జేపీఎల్ ప్రభాకర శర్మ చేతుల మీదుగా విజేతలకి బహుమతులు అందజేశారు. ఆసక్తికరంగా సాగిన ఈ క్రికెట్ పోటీలో మొదటి బహుమతిని రూ.30,116 పెదఇర్లపాడు రాయల్ నగర్ సీనియర్స్ టీమ్ కైవసం చేసుకోగా, రెండవ బహుమతిని ఫ్రెండ్స్ 11 టీమ్ రూ.20,116, తృతీయ బహుమతి రూ.10,116 రాయల్ నగర్ జూనియర్స్ టీమ్ గెలుచుకున్నారు. మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన వెంగళాయపల్లి టీమ్‌కి జేపీఎల్ కమిటీ సభ్యులు ప్రత్యేక బహుమతిని రూ.5,116 అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవరపు కొండపనాయుడు, పోలు కొండారెడ్డి, పిల్లి కృష్ణారెడ్డి, మాదాసు చిన బ్రహ్మయ్య, జనసేన నాయకులు పసుపులేటి విజయకృష్ణ, పోలిశెట్టి లక్ష్మణ్, ఉప్పలపాటి జానకిరామ్, టిడిపి, జనసేన కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## యారవ నువ్వు పిడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 18)
పామూరు పట్టణం నందు సత్యనారాయణ స్వామి దేవస్థానంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు యారవ శ్రీనివాసులు రక్తదానం చేశారు. ఎమ్మెల్యే ఉగ్ర శభాష్ యారవ శ్రీనివాసులు...నువ్వు పిడుగువి అంటూ కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో పామూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం భీమా నాయక్, మాజీ సర్పంచ్ డివి మనోహర్, బండ్ల నారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సదస్సును జయప్రదం చేయాలి - జీప్ జాత



(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, జనవరి 18)
ఈ నెల 23వ తేదీన కనిగిరిలో జరగనున్న వెలుగొండ జలాల సాధన సదస్సును జయప్రదం చేయాలంటూ శనివారం పిసిపల్లెలో జీపు జాతా నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ బుల్లెట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ జాతాలో సిపిఎం నాయకులు జి శ్రీనివాస్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో పీసీపల్లి మండలాన్ని చేర్చాలని ప్రచార నిర్వహించారు.రాబోయే బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని, పనులు త్వరగా పూర్తి చేసి నీటిని అందించాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. పిసీ పల్లి మండలంలో తాగునీటికి సాగునీటికి తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో పీసీ పల్లి మండలం చేర్చడం వలన రెండు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు .అందుకోసం సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు. ఈనెల 23 తేదీన జరిగే వెలుగొండ జలాల సాధన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రసంగిస్తున్నారు. ఈ సదస్సును పిసీ పల్లి మండల అసలు జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో విస్తృతంగా జూపి జాతర నిర్వహించారు.

## ముప్పళ్ళపాడు క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 18)
మండల పరిధిలోని ముప్పళ్ళపాడు గ్రామంలో జరిగిన ఆ గ్రామ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రధమ బహుమతి గుడిపాటిపల్లి టీం కైవసం చేసుకోగా వారికి రూపాయలు 20,116 టిడిపి సీనియర్ నాయకులు కోటపాటి శేషయ్య,జూనియర్ అసిస్టెంట్ రాయల శ్రీనివాసులు అందజేశారు. రెండో బహుమతి ముప్పలపాడు టీం కైవసం చేసుకోగా వారికి రూపాయలు 15116లు వెండి దండి శివారెడ్డి, మూరక అనిల్ కుమార్ రెడ్డి మాలపాటి సాయి కుమార్ రెడ్డిలు అందజేశారు మంగంపల్లి టీం గెలుపొందారు. వీరికి ది ర్శినం రాజశేఖర్ రెడ్డి, మూరక నితిన్ రెడ్డి 10,116 రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులు మాట్లాడుతూ ముందుకు వచ్చి దాతలకు సహకరించిన గ్రామ పెద్దలకు టీం ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాతలను శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో దిర్శినం వెంకటేశ్వర్ రెడ్డి, మూరక వెంకట్రెడ్డి, గోర రంగయ్య , గోర ప్రసాద్ ,పెరుమళ్ళ బాలయ్య ,మహిళా పోలీస్ కట్టా వెంకటేస్వరమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## పరిమితికి మించి లోడ్ చేసినట్లయితే కఠిన చర్యలే

ఎస్ఐ అనుక్




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 18)
స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాక్టర్, ఆటోలను తనిఖీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ అనుక్ మాట్లాడుతూ ట్రాక్టర్ల టక్కులలో ఓవర్ లోడ్‌తో కానీ కూలీలను ఎక్కువగా ఎక్కించుకొని వచ్చినట్లయితే కఠిన చర్యలు తప్పవని, రాత్రి సమయంలో తప్పనిసరిగా డిప్పు కొట్టాలని, మండలంలో పొగాకు, కట్టెలు వేసుకొని వస్తున్న ట్రాక్టర్ టక్కు సైడ్లు మూసివేసి లోడ్ చేసుకుని రావాలని అలా చేయనచో చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ట్రాక్టర్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## దామచర్ల ఆంజనేయులు విగ్రహాల ఆవిష్కరణ







(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జనవరి 18)
టంగుటూరు మండలం కందులూరు గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు, ప్రకాశం జిల్లా పెద్దాయనగా పిలబడే స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అనం రామ నారాయణ రెడ్డి , సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎమ్మెల్యే మత్తుముల అశోక్ రెడ్డి , ఉగ్ర నరసింహ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య , ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్, టంగుటూరు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి నాయకులు గయాజ్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 18)
పామూరు పట్టణ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు షేక్ గయాజ్ జన్మదినం సందర్భంగా వారి ఆఫీస్ నందు కేక్ కటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి (బన్నీ) రెండో వార్డ్ మెంబర్ ఇర్రి కృష్ణారెడ్డి ,గట్ల విజయభాస్కర్ రెడ్డి ,కల్లూరు రామిరెడ్డి ,లాయర్ ఫయాజ్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.
1

## పద్ధతి మార్చుకోండి లేకపోతే కఠిన చర్యలు

### ప్యాజింజర్ ఆటో వాహనదారులను హెచ్చరించిన ఎస్ఐ నరసింహారావు




(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 18)
ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలమేరకు కంభం పట్టణంలో పరిమితికి మించి అత్యాశతో ప్రయాణికులను ఎక్కించుకొని మమ్మల్ని అడిగేవాడు లేడు అనే విధంగా ప్రవర్తిస్తున్న ఆటో వాహనదారులకు కంభం ఎస్సై నరసింహారావు కౌన్సిలింగ్ ఇచ్చారు.ఎన్నోసార్లు నచ్చజెప్పినా మీ పద్ధతి మారడం లేదని ఇకపై ఉపేక్షించేది లేదని కేవలం మీ అత్యాశతో ఇంతమందిని ఆటోలో ఎక్కించుకొని ప్రయాణిస్తే ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారని ఇకపై మీ ధోరణి ఇలాగే ఉంటే కేసులు నమోదు చేస్తామని ఆటో వాహనదారులను హెచ్చరించారు. అలాగే ప్రయాణికులతో మీరు కేవలం ఒకరోజు కూలీ కోసం ఇంతమంది ప్రయాణిస్తే అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే మీ పరిస్థితి ఏమిటని ఆసుపత్రిలో చేరితే దానికి అయ్యే ఖర్చు అధికంగా ఉంటుందని మీరు క్షేమంగా వస్తారని ఇంట్లో మీ పిల్లలు ఎదురుచూస్తూ ఉంటారని మీరు క్షేమంగా ఇంటికి వెళితేనే మీ కుటుంబాన్ని పోషించుకోగలుగుతారని ప్రయాణికులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సుభానిని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 18)
నెల్లూరు షైన్ హాస్పిటల్లో అనారోగ్య కారణంగా చికిత్స పొందుతున్న 4 వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు సంధాని, జీలు సోదరుడు సుభానిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సుభానితో మాట్లాడి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని పార్టీ అండగా ఉంటుందని సుభానికి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసిపి జిల్లా అధికార ప్రతినిధి నేతాజీ సుబ్బారెడ్డి, వైసిపి జిల్లా యువజన అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, వైఎస్ఆర్సిపి నాయకులు సంధాని, జీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు మరణం లేదు తెదేపా నాయకులు సుధాకర్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, సూళ్ళూరుపేట, జనవరి 18)
తడ మండలం, కొండూరు గ్రామంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ వ్యక్తి కాదని మహాశక్తి అని, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై పాటుపడిన వ్యక్తి ఎన్టీ రామారావు అని తెలిపారు. వెనకబడిన వర్గాల అభ్యున్నత కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు పేద ప్రజల వద్దకు చేరాలని, పేద ప్రజలు, వెనుకబడిన వర్గాలు అభ్యున్నత కోసం పాటుపడిన వ్యక్తి ఎన్టీ రామారావు అని తెలిపారు. ఇప్పుడున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ మహావృక్షమైన ఎన్టీ రామారావు చూపిన మార్గంలో నడుస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. పై కార్యక్రమంలో మహారాళ్ల వెంకటరమణ, మహారాళ్ల దామదారం, తొప్పాని ప్రేమ్ కుమార్, మావిళ్ళపాటి విష్ణువర్ధన్, పిచ్చేరి మన్మధ, తుమ్మ శంకర్, మావిళ్ళపాటి మాధవ్, పిచ్చేరి నాగార్జున, రెడ్డతొట్టి వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.